

www.epapersamayam.com

APTEL/2006/18267

# సమయం

మన గొంతుకే.. మన పత్రిక

తెలుగు దినపత్రిక

S TV SAMAYAM

సంపుటి : 18 | సంచిక : 199 | ఎడిటర్ : విక్రం కుమార్ | శుక్రవారం 28 మార్చి 2025 | ప్రచురణ : హైదరాబాద్ | పేజీలు: 8 | వెల: రూ.5

## ఆర్థిక శాఖలో జరిగినవన్నీ తవ్వుతున్నా

- భారాస నేతల భవనాలకు అద్దెలు పెంచి గురుకులాలు పెట్టారు
- బడ్జెట్ పద్దులపై ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క సమాధానం
- బడ్జెట్‌కు సభ ఆమోదం, నిరవధిక వాయిదా

తరువాయి 2లో





## ఉప్పల్.. తిప్పల్

- క్రికెట్ అభిమానులను నిరాశపరిచిన ఏర్పాట్లు

**సమయం న్యూస్, హైదరాబాద్:** అంతర్జాతీయ క్రికెట్ మ్యాచ్‌కు వేదికైన ఉప్పల్‌లోని రాజీవ్‌గాంధీ ఇంటర్నేషనల్ స్టేడియం వద్ద ఏర్పాట్లు నిరాశపరిచే విధంగా ఉన్నాయి. గురువారం స్టేడియం ప్రధాన ప్రవేశ ద్వారానికి ఎదురుగా భారీగా మురుగు నీరు నిలిచింది. అందులో నిల్చునే కొందరు అభిమానులు క్రికెటర్లకు అభివాదం చేస్తే.. ఇంకొందరు ఆ నీటిని దాటుకుంటూ స్టేడియంలోకి వెళ్లారు. హెచ్‌సీఏ.. ఈ అసౌకర్యాన్ని పట్టించుకోకపోవడం గమనార్హం.

## నియోజకవర్గాల పునర్విభజన
# దక్షిణాదిపై దాడే




- ఆయా రాష్ట్రాలను నియంత్రించేందుకు కేంద్రం యత్నం
- దీనిపై కలిసికట్టుగా పోరాటం చేద్దాం
- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పిలుపు
- డీలిమిటేషన్‌కు వ్యతిరేకంగా తీర్మానం.. అసెంబ్లీ ఆమోదం

**సమయం న్యూస్, హైదరాబాద్:** "దేశంలో 2026 జనాభా లెక్కల ప్రాతిపదికన నియోజకవర్గాల పునర్విభజన జరిగితే దక్షిణాది రాష్ట్రాల ప్రాతినిధ్యం 24 నుంచి 19

తరువాయి 2లో

రోబోటిక్ ట్రాన్సప్లాంటేషన్ తో

## చరిత్రకెక్కిన నిమ్స్ దవాఖాన



**సమయం న్యూస్, హైదరాబాద్:** గత కొద్దీ రోజులుగా నిమ్స్ ఆసుపత్రి అరుదైనా సర్జరీలు చేస్తూ దేశంలోనే అత్యుత్తమా ఇన్స్టిట్యూట్ గా పేరుగాంచింది. ఇప్పటికే అన్ని రకాలు సర్జరీలతో పాటుగా ట్రాన్సప్లాంటేషన్స్ విజయవంతంగా నిర్వహిస్తుంది. ఇందులో భాగంగా నిమ్స్ ఆసుపత్రిలో రోబోటిక్ పద్ధతి ద్వారా నల్గొండ జిల్లాకు చెందిన 33 సంవత్సరాలు వ్యక్తికి కిడ్నీ మార్పడి విజయవంతంగా చేసింది. దీని ద్వారా దక్షిణ భారత దేశంలోనే మొట్ట మొదటిసారిగా ప్రభుత్వ ఆసుపత్రిలో రోబోటిక్ ట్రాన్స్ ప్లాంటేషన్ చేసిన ఆస్పత్రిగా నిమ్స్ చరిత్ర సృష్టించింది. ఈ సందర్భంగా యూరాలిజిస్ట్ విభాగాధిపతి డాక్టర్

తరువాయి 2లో

## ప్రత్యేక విమానంలో
# గుండె తరలింపు...

- నిరుపేదకు అమర్చేందుకు గన్నవరం నుంచి తిరుపతికి..
- మంత్రి లోకేశ్ సొంత ఖర్చుతో ప్రత్యేక విమానం ఏర్పాటు
- గుంటూరులో బ్రెయిన్‌డెడ్ మహిళ నుంచి అవయవాల సేకరణ

**సమయం న్యూస్, గన్నవరం:** విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ చొరవతో ఓ నిరుపేదకు గుండె అమరింది. గుంటూరులో బ్రెయిన్‌డెడ్ అయిన మహిళ నుంచి సేకరించిన గుండెను తిరుపతికి తరలించడానికి ఆయన తన సొంత ఖర్చుతో ప్రత్యేక విమానం ఏర్పాటు చేసి, సకాలంలో ఆసుపత్రికి చేరేలా చూశారు. గుంటూరుకు చెందిన గృహిణి చెరుకూరి సుష్మ (47) తీవ్ర తలనొప్పితో బాధపడుతూ.. ఈ నెల 23న గుంటూరులోని ఆస్టర్ రమేష్ ఆసుపత్రిలో చేరారు. చికిత్స పొందుతూ బుధవారం బ్రెయిన్‌డెడ్ అయ్యారు. వైద్యులు జీవన్‌దాన్ ట్రస్టుకు సమాచారం ఇవ్వడంతో వారు సుష్మ కుటుంబ సభ్యులతో మాట్లాడి అవయవదానానికి ఒప్పించారు. సుష్మ నుంచి సేకరించిన గుండె, కిడ్నీ, కాలేయం, ఊపిరితిత్తులను గుంటూరు, విజయవాడ, తిరుపతి, చెన్నైలలోని ఆయా ఆసుపత్రులకు జీవన్‌దాన్ ట్రస్టు కేటాయించింది.

తరువాయి 2లో





## కానరాని మరో మేస్త్రీ ఆచూకీ

- భద్రాచలంలో కొనసాగుతున్న కూలిన భవన శిథిలాల తొలగింపు

**సమయం న్యూస్, భద్రాచలం:** భద్రాచలం పట్టణం పోతులవారి వీధిలో బుధవారం కూలిపోయిన ఐదు అంతస్తుల భవనం శిథిలాల తొలగింపు చర్యలు గురువారం కొనసాగాయి. అయితే శిథిలాల కింద చిక్కుకుపోయిన తాపీ మేస్త్రీ పడిశాల ఉపేందర్ ఆచూకీ లభ్యం కాలేదు. బుధవారం అర్ధరాత్రి తాపీ కార్మికుడు చల్లా కామేశ్వరరావును శిథిలాల నుంచి బయటకు తీసి ఏరియా ఆసుపత్రికి తరలించగా.. మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో ఉపేందర్‌ను రక్షించేందుకు సహాయక చర్యలను ముమ్మరం చేయాలని.. ఆయన కుటుంబ సభ్యులు బుధవారం అర్ధరాత్రి 2 గంటల సమయంలో కలెక్టర్ జితేశ్ వి.పాటిల్ వాహనాన్ని కొద్దిసేపు అడ్డుకొని ఆందోళన నిర్వహించారు. గురువారం ఉదయం 8 గంటలకు మరోసారి ఉపేందర్ కుటుంబ సభ్యులు, బంధువులు గోదావరి బ్రిడ్జి పాయింట్‌లో రహదారిపై ఆందోళన చేపట్టారు. దీంతో వాహనాల రాకపోకలకు ఇబ్బంది తలెత్తింది.

తరువాయి 2లో



2లో

## శ్రీధర్‌బాబు వర్సెస్ మహేశ్వర్‌రెడ్డి

* అధికారం కోసం అనేక హామీలిచ్చారు..
* మంత్రివర్గంపై కేసులు పెట్టాలన్న ఏలేటి
* కేంద్రంపై ఏం కేసు పెట్టాలని మంత్రి శ్రీధర్‌బాబు ఆగ్రహం



## అధునాతన నిఘా డ్రోన్‌ల వ్యవస్థను
# పరిశీలించిన కిమ్

సియోల్: ఉత్తరకొరియా అధ్యక్షుడు కిమ్ జోంగ్ ఉన్ యుద్ధ డ్రోన్ల తయారీపై ప్రత్యేక దృష్టిసారించారు. తాజాగా ఆయన అత్యాధునిక నిఘా, దాడి డ్రోన్‌ల పరీక్షను పర్యవేక్షించారు. బోయింగ్ ఈ-7 వెడ్జ్ టెయిల్ యుద్ధ విమానాన్ని పోలి ఉన్న విమానాలు, శత్రువుల వాహనాల్లోకి చొరబడి దాడి చేయగల ఆత్మాహుతి

తరువాయి 2లో

## నిర్లక్ష్యం చేస్తే
# బ్లాక్‌లిస్ట్‌లో పెడతా..

- పోలవరం గుత్తేదారులకు సీఎం హెచ్చరిక

2లో



www.epapersamayam.com APTEL/2006/18267
సమయం
మన గొంతుకే.. మన పత్రిక తెలుగు దినపత్రిక



# నియోజకవర్గాల పునర్విభజన దక్షిణాదిపై దాడే

(మొదటిపేజీ తరువాయి)

శాతానికి పడిపోయే ప్రమాదం ఉంది. రాష్ట్రాలను నియంత్రించడానికి పునర్విభజనను వినియోగించుకోవాలని కేంద్రం భావిస్తోంది. తద్వారా దక్షిణాది రాష్ట్రాలపై దాడి చేస్తోంది. ఇదే జరిగితే భవిష్యత్తులో మనతో సంబంధం లేకుండానే కేంద్రంలో ప్రభుత్వాలు ఏర్పాటవుతాయి. దీనికి వ్యతిరేకంగా అందరూ కలిసికట్టుగా పోరాటం చేయాలి'' అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. పునర్విభజన (డీలిమిటేషన్)కు వ్యతిరేకంగా గురువారం శాసనసభలో ఆయన తీర్మానం ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడారు.

*** జనాభా ఒక్కటే ప్రామాణికం కాకూడదు..**

''రాష్ట్ర ప్రభుత్వాలను సంప్రదించకుండా పునర్విభజనపై కేంద్రం చేస్తున్న కసరత్తు తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. కేంద్రం ఆదేశాలను పాటించి జనాభాను నియంత్రించిన రాష్ట్రాలు నష్టపోకూడదు. పునర్విభజనకు కేవలం జనాభా ఒక్కటే ప్రామాణికం కాకూడదు. ఎంపీ స్థానాలను యథాతథంగా ఉంచాలి. సరి హద్దుల్లో మార్పులు, చేర్పులు చేయాలి. ఎస్సీ, ఎస్టీలకు సీట్లు పెంచాలి. మహిళలకు రిజర్వేషన్ కల్పించాలి. ఏపీ పునర్విభజన చట్టం ప్రకారం తెలంగాణలో 119 అసెంబ్లీ సీట్లను తక్షణమే 153కు పెంచాలని ఈ సభ తీర్మానం చేస్తోంది. అందుకు అవసరమైన రాజ్యాంగ సవరణ చేయాలని కేంద్రాన్ని కోరుతోంది. జనాభా ఆధారంగా నియోజకవర్గాల పునర్విభజన చేపడితే రాష్ట్రాల మధ్య అంతరం పెరుగుతుందని, సుహృద్భావం దెబ్బతింటుందని భావించి 1975సమయంలో అప్పటి ప్రధాని ఇందిరా గాంధీ 25 ఏళ్లపాటు వాయిదా వేశారు. 2002లో అప్పటి ప్రధాని వాజ్‌పేయి కూడా రాష్ట్రాల మధ్య వైషమ్యాలు పెరగవద్దని భావించి పునర్విభజనను వాయిదా వేశారు. కేంద్రంలో మోదీ ప్రభుత్వం వచ్చాక పునర్విభజనపై గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి. ఇటీవల తమిళనాడు సీఎం స్టాలిన్ నిర్వహించిన సమావేశంలో కేంద్రం నిర్ణయం నష్టం కలిగిస్తే దాన్ని ఎదుర్కోవాలని నిర్ణయించాం. పునర్విభజనపై ఇంకా నిర్ణయం తీసుకోలేదని, ఆ ఆలోచనే లేదని కొందరు కేంద్ర మంత్రులు చెబుతున్నారు. వారు చెప్పేది అర్ధ సత్యాలే. రాజకీయంగా దక్షిణాది రాష్ట్రాల నియంత్రణకు జనాభా ప్రాతిపదికన నియోజకవర్గాలను పునర్విభజించాలని కేంద్ర ప్రభుత్వం చూస్తోంది. అదే జరిగితే బిహార్, యూపీ, మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్ తదితర రాష్ట్రాల్లో నియోజకవర్గాలు పెరుగుతాయి. దక్షిణాదిలో జనాభా నియంత్రణ వల్ల స్థిరీకరణ జరిగింది. జనాభా వృద్ధి రేటు 1.8 శాతమే ఉంది. ప్రస్తుతం 543 పార్లమెంటు నియోజకవర్గాల్లో దక్షిణాది వాటా 24% ఉండగా.. పునర్విభజనతో 19 శాతానికి పడిపోయే అవకాశం ఉంది.

*** పన్నుల ఆదాయంలో తిరిగొచ్చేది తక్కువే..**

కేంద్రానికి దక్షిణాది రాష్ట్రాల నుంచి 36 శాతం పన్ను ఆదాయం వెళ్తోంది. తిరిగొచ్చేది తక్కువ. తెలంగాణ నుంచి రూపాయి వెళ్తోంటే 42 పైసలు వెనక్కి ఇస్తున్నారు. బిహార్‌కు రూపాయికి రూ.6.06 ఇస్తున్నారు. యూపీకి రూ.2.73, మధ్యప్రదేశ్‌కు రూ.1.70 ఇస్తున్నారు. ఆర్థికంగా నష్టపోయినా పర్వాలేదని.. దేశాభివృద్ధిలో భాగస్వాములుగా మారాం. ఇప్పుడు రాజకీయంగా మన ప్రాతినిధ్యాన్ని వదులుకోవడానికి సిద్ధంగా లేం. అందుకే పునర్విభజనపై చర్చ జరగాలని డిమాండ్ చేస్తున్నాం. 2002లో ప్రధాని వాజ్‌పేయి తీసుకున్న నిర్ణయానికి కట్టుబడి ఉన్నారో, లేదో చెప్పాలి. 2011 లేదా 2026 జనాభా ఆధారంగా పునర్విభజన చేపడితే భవిష్యత్తులో మనతో సంబంధం లేకుండానే కేంద్రంలో ప్రభుత్వాలు ఏర్పాటవుతాయి.

*** త్వరలోనే పార్టీలు, సంఘాలతో చర్చ..**

దక్షిణాది రాష్ట్రాలపై దాడి జరుగుతోందని అర్థమవుతోంది. కేంద్రంతో మాట్లాడదాం. అంగీకరిస్తే సరి. లేకుంటే పార్టీలకతీతంగా కలిసికట్టుగా పోరాటం చేద్దాం. కేరళ, తమిళనాడు, కర్ణాటక, ఏపీ, పుదుచ్చేరి సీఎంలకు విజ్ఞప్తి చేస్తున్నా. త్వరలో పునర్విభజనపై జానారెడ్డి, భట్టి విక్రమార్క, కేశవరావుల నేతృత్వంలో సమావేశం ఏర్పాటు చేయబోతున్నాం. భవిష్యత్తులో జరగబోయే నష్టాలపై చర్చిద్దాం. రాష్ట్రంలోని అన్ని పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు, ప్రజా సంఘాలతో సమావేశం ఏర్పాటు చేసి చర్చిద్దాం. సభలో ప్రవేశపెట్టిన తీర్మానానికి అందరూ మద్దతు పలకాలి'' అని రేవంత్‌రెడ్డి అన్నారు. అనంతరం.. పునర్విభజన (డీలిమిటేషన్)కు వ్యతిరేకంగా ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన తీర్మానాన్ని సభ ఆమోదించిందని స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ ప్రకటించారు.

*** ఇదే బాటలో మరిన్ని రాష్ట్రాలు తమిళనాడు సీఎం స్టాలిన్**

నియోజకవర్గాల పునర్విభజనపై తెలంగాణ శాసనసభలో చేసిన తీర్మానం ఒక ముఖ్యమైన మైలురాయిలా నిలిచిపోతుందని తమిళనాడు సీఎం స్టాలిన్ పేర్కొన్నారు. జనాభా ప్రాతిపదికన పునర్విభజనను వ్యతిరేకిస్తూ సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో శాసనసభ గురువారం తీర్మానం చేసిన నేపథ్యంలో స్టాలిన్ 'ఎక్స్' వేదికగా స్పందించారు. ''న్యాయం, సమానత్వం, సమాఖ్య స్ఫూర్తిని సమర్థిస్తూ.. సరైన రీతిలో పునర్విభజన కోరుతూ తెలంగాణ శాసనసభలో తీర్మానం చేశారు. చెన్నైలో ప్రతిపాదించిన అంశాలు హైదరాబాద్‌లో నెరవేరాయి. హైదరాబాద్‌లో ఐక్య కార్యాచరణ సమితి రెండో సమావేశం జరగనున్న నేపథ్యంలో.. మరిన్ని రాష్ట్రాలు ఇదేబాటలో నడుస్తాయి. తమిళ నాడును అనుసరిస్తూ చేపట్టిన ఈ చర్య.. మన ప్రజాస్వామ్య సమతుల్యతను దెబ్బతీసే ఏ ప్రయత్నాన్నైనా ప్రతిఘటించే సమష్టితత్వాన్ని బలోపేతం చేస్తుంది. ఒక ప్రాంతానికి అన్యాయం చేసేలా దేశ భవిష్యత్తును రాసేందుకు ప్రయత్నించే వారెవర్నీ అనుమతించబోం'' అని స్టాలిన్ స్పష్టం చేశారు.

# ఆర్థిక శాఖలో జరిగినవన్నీ తవ్వుతున్నా

హైదరాబాద్: రాష్ట్ర ఆర్థిక శాఖలో గత పదేళ్లలో జరిగిన విషయాలన్నీ తాను తవ్వుతున్నానని, వాటి లెక్కలన్నీ సభ ముందు పెడతానని భారాస నేతలు ఆందోళన చెందుతున్నారని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. శాసనసభలో గురువారం బడ్జెట్ పద్దులపై జరిగిన చర్చకు ఆయన సమాధానమిస్తూ... ''భారాస నాయకుల భవనాలకు అడ్డగోలుగా అద్దెలు ఖరారు చేసి వాటిలో గురుకులాలను పెట్టారు. ఏ జిల్లాలో, ఏ గురుకులం, ఏ నేత భవనంలో ఉందనే వివరాలన్నీ తెప్పించాం. భవనాల అద్దెలను ఏటా పెంచారు. విద్యార్థుల డైట్ ఛార్జీలను మాత్రం పెంచలేదు. పైగా అద్దెలను కూడా పెండింగ్‌లో పెట్టారు. మేం వచ్చాక వాటిలో రూ.126 కోట్లు విడుదల చేశాం. దీర్ఘకాలిక అప్పుల పేరిట గత ప్రభుత్వం ఎక్కడపడితే అక్కడ అప్పులు తెచ్చి... వాటి ఫలాలను అనుభవించింది. రుణాలను తిరిగి తీర్చాల్సిన సమయం వచ్చే సరికి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. ఆ అప్పులను క్రమంగా తీర్చుకుంటూ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను గాడిలో పెడుతున్నాం. వారి హయాంలో రూ.1,59,940 కోట్ల విలువైన పనులను మంజూరు చేశారు. పూర్తి చేసిన పనులకు సంబంధించిన రూ.40 వేల కోట్ల బిల్లులకు టోకెన్ నంబర్లు సిద్ధం చేసి ఉంచారు. మేం అన్ని శాఖల పెండింగు బిల్లులనూ వెసులుబాటును బట్టి చెల్లిస్తున్నాం. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక మంజూరు చేసిన పనుల బిల్లుల విలువ రూ.ఐదారు వందల కోట్లకు మించి లేదు. భారాస వారి పనులకు సంబంధించినవే పెండింగులో ఉన్నాయి. ఇప్పుడు తమవారి కోసం తాపత్రయపడుతూ భారాస సభ్యులు మాపై నిందలేస్తున్నారు. మేం మీకంటే ఎక్కువ విమర్శలు చేయగలం. ఉద్యోగుల పింఛన్ బకాయిలు, పీపీఎఫ్ వంటివన్నీ కలిపి రూ.25 వేల కోట్ల బకాయిలుంటే రూ.16 వేల కోట్లను ఇప్పటికే చెల్లించాం. భారాస పదేళ్ల పాలనలో బడ్జెట్‌లో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సంక్షేమానికి కేటాయించిన రూ.70,474 కోట్లు ఖర్చు పెట్టకపోవడంతో ఆ వర్గాలకు తీవ్ర అన్యాయం జరిగింది. మేం అధికారంలోకి వచ్చాక వేతనాలకు రూ.80,106 కోట్లు, అప్పులు, వడ్డీలకు రూ.88,564 కోట్లు, ఇతర ఖర్చులకు రూ.1,32,9096 కోట్లు ఖర్చు పెట్టాం.

*** సభ అంటే భయం ఉండాలి...**

సభ్యులకు సభ అంటే కొంత భయం ఉండాలి. ఆచితూచి మాట్లాడాలి. అప్పుడే నిజమైన చర్చలు జరుగుతాయి. ఏదిపడితే అది మాట్లాడుతూ సభను తప్పుదారి పట్టించకూడదు. నాంపల్లి అగ్ని ప్రమాదంలో చనిపోయినవారి కుటుంబాలను ఆదుకుంటాం. ఫలక్‌నుమాలో భూమి మార్పిడి సీఎం పరిశీలనలో ఉంది. రుణమాఫీకి రూ.8 వేల కోట్లే ఇచ్చామని హరీశ్‌రావు అంటున్నారు. కానీ, ప్రతీ గ్రామంలో ఏ రైతుకు ఎంత మాఫీ అయిందో చెబుతూ డిస్‌ప్లే బోర్డులు పెట్టాలని చెప్పాం. గజ్వేల్‌లో రూ.238 కోట్ల రుణమాఫీ చేశాం. గ్రామాలవారీ రుణమాఫీ జరిగిన రైతుల పేర్లను ఎమ్మెల్యేలకు ఇస్తాం. ద్రవ్య వినిమయ బిల్లు (బడ్జెట్)ను ఆమోదించాలి'' అని భట్టి కోరారు. అనంతరం బడ్జెట్‌ను సభ ఆమోదించినట్లు సభాపతి ప్రసాద్‌కుమార్ ప్రకటించి నిరవధిక వాయిదా వేశారు.

# ప్రత్యేక విమానంలో గుండె తరలింపు



గన్నవరం: విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ చొరవతో ఓ నిరుపేదకు గుండె అమరింది. గుంటూరులో బ్రెయిన్‌డెడ్ అయిన మహిళ నుంచి సేకరించిన గుండెను తిరుపతికి తరలించడానికి ఆయన తన సొంత ఖర్చుతో ప్రత్యేక విమానం ఏర్పాటు చేసి, సకాలంలో ఆసుపత్రికి చేరేలా చూశారు. గుంటూరుకు చెందిన గృహిణి చెరుకూరి సుష్మ (47) తీవ్ర తలనొప్పితో బాధపడుతూ.. ఈ నెల 23న గుంటూరులోని ఆస్టర్ రమేష్ ఆసుపత్రిలో చేరారు. చికిత్స పొందుతూ బుధవారం బ్రెయిన్‌డెడ్ అయ్యారు. వైద్యులు జీవన్‌దాన్ ట్రస్టుకు సమాచారం ఇవ్వడంతో వారు సుష్మ కుటుంబ సభ్యులతో మాట్లాడి అవయవదానానికి ఒప్పించారు. సుష్మ నుంచి సేకరించిన గుండె, కిడ్నీ, కాలేయం, ఊపిరితిత్తులను గుంటూరు, విజయవాడ, తిరుపతి, చెన్నైలలోని ఆయా ఆసుపత్రులకు జీవన్‌దాన్ ట్రస్టు కేటాయించింది. అవయవాలను తిరుపతి, చెన్నై ఆసుపత్రులకు ఆకాశమార్గంలో చేర్చాలని వైద్యులు నిర్ణయించారు. ఈ మేరకు గుంటూరు నుంచి గన్నవరం విమానాశ్రయం వరకు రోడ్డు మార్గంలో ప్రభుత్వం గ్రీన్ ఛానల్ ఏర్పాటు చేసింది. తొలుత గురువారం రాత్రి 7.50 గంటలకు గుండెను ప్రత్యేక అంబులెన్స్‌లో పోలీసు ఎస్కార్ట్ సాయంతో తరలించారు. గన్నవరం నుంచి మంత్రి లోకేశ్ ఏర్పాటు చేసిన ప్రత్యేక విమానంలో తిరుపతిలోని రేణిగుంట విమానాశ్రయానికి తరలించారు. ఊపిరితిత్తులను చెన్నై ఆసుపత్రికి తరలించడానికి మరో ప్రత్యేక అంబులెన్స్‌లో గన్నవరం విమానాశ్రయం వరకు గ్రీన్ ఛానల్ ఏర్పాటు చేశారు. ఒక కిడ్నీ, కాలేయాన్ని ఆస్టర్ రమేష్ ఆసుపత్రికి ఇవ్వగా.. మరో కిడ్నీని విజయవాడలోని మరో కార్పొరేట్ ఆసుపత్రికి వైద్యులు తీసుకెళ్లారు. తిరుపతిలోని ఓ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న హృద్రోగ బాధితుడిది నిరుపేద కుటుంబమని తెలిసిన మంత్రి లోకేశ్ గతంలోనే అవయవదానం ద్వారా గుండె అమర్చాలని జీవన్‌దాన్ ట్రస్టుకు సూచించారు. సుష్మ శరీరం నుంచి గుండె సేకరించేటప్పటికి సాయంత్రం అవ్వొచ్చని, ఆ సమయంలో తిరుపతికి విమానం లేదని తెలుసుకున్న రమేష్ ఆసుపత్రి యాజమాన్యం లోకేశ్‌కు ఆ సమాచారం అందించింది. స్పందించిన ఆయన తన పేషీ అధికారులతో మాట్లాడించి, ప్రత్యేక విమానంలో తరలించడానికి ఏర్పాట్లు చేశారు.

*** లోకేశ్ స్పందన స్ఫూర్తిదాయకం: అయ్యన్నపాత్రుడు**

'గుంటూరులో బ్రెయిన్‌డెడ్ అయిన మహిళ గుండెను తిరుపతికి తరలించి, అక్కడ మరొకరికి అమర్చేందుకు సొంత ఖర్చుతో ప్రత్యేక విమానం సిద్ధం చేయించడంతోపాటు, గ్రీన్ ఛానెల్‌ను ఏర్పాటు చేయించిన మంత్రి లోకేశ్ ఎందరికో స్ఫూర్తిదాయకంగా నిలిచారు' అని శాసనసభాపతి అయ్యన్నపాత్రుడు గురువారం 'ఎక్స్'లో పేర్కొన్నారు. ఒక్క మెసేజ్‌పై వేగంగా స్పందించి, ఒకరికి ప్రాణదానం కలిగేలా చేసిన లోకేశ్‌కు అభినందనలు' అని తెలిపారు.

# అలహాబాద్ హైకోర్టుకు జస్టిస్ వర్మ బదిలీ వద్దు

**సీజేఐకు బార్ అసోసియేషన్ల విజ్ఞప్తి**

దిల్లీ: అధికారిక నివాసంలో నోట్ల కట్టల వివాదంలో చిక్కుకున్న దిల్లీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్ వర్మను అలహాబాద్ హైకోర్టుకు తిప్పి పంపించవద్దని వివిధ బార్ అసోసియేషన్ల ప్రతినిధులు గురువారం భారత ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) జస్టిస్ సంజీవ్ ఖన్నా నేతృత్వంలోని కొలీజియం సభ్యులకు విజ్ఞప్తి చేశారు. అలహాబాద్‌కు వర్మ బదిలీ ఉత్తర్వులను ఉపసంహరించుకోవాలని కోరారు. కేసుల విచారణ విధులతో పాటు ఇతర పాలనాపరమైన బాధ్యతలనూ జస్టిస్ వర్మకు అప్పగించవద్దని సూచించారు. న్యాయవ్యవస్థలో అవినీతిపరులను ఏరివేయాలని, నగదు దొరికిన ఘటనకు సంబంధించి కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. తమ వినతులను పరిశీలించి చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని సీజేఐ జస్టిస్ ఖన్నా, కొలీజియం సభ్యులు జస్టిస్ బి.ఆర్.గవాయ్, జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ అభయ్ ఎస్.ఓక్, జస్టిస్ విక్రమ్‌నాథ్ తెలిపారని అలహాబాద్ హైకోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు అనిల్ తివారీ వెల్లడించారు.

## కానరాని మరో మేస్త్రీ ఆచూకీ

(మొదటిపేజీ తరువాయి)

ఉదయం 9 గంటల నుంచి రెస్క్యూ బృందాలు.. శిథిలమైన భవన శ్లాబ్‌లను యంత్రాల సాయంతో తొలగింపు పనులు ప్రారంభించారు. అంతకుముందు విక్టిమ్ లోకేషన్ కెమెరాను శిథిలాల మధ్యకు పంపి పరిశీలించారు. 12 నుంచి 15 అడుగుల దూరంలో వ్యక్తుల కదలిక లేదా శ్వాస ఉంటే ఈ కెమెరా గుర్తిస్తుంది. కూలిన శ్లాబ్‌ల మధ్య కొంచెం కూడా ఖాళీ లేకపోవడంతో చిక్కుకున్న వారికి సంబంధించి స్పష్టమైన సమాచారం అధికారులకు చేరలేదు. పోలీసు జాగిలంతోనూ పరిశీలించినా ప్రయోజనం లేకపోవడంతో ఎన్‌డీఆర్‌ఎఫ్, అగ్నిమాపక, సింగరేణి బృందాలు శిథిలాల తొలగింపు చర్యలను ముమ్మరం చేశాయి.

## నిర్లక్ష్యం చేస్తే బ్లాక్‌లిస్ట్‌లో పెడతా..

(మొదటిపేజీ తరువాయి)

ఏలూరు: గోదావరి పుష్కరాల (2027)కు ముందే పోలవరం ప్రాజెక్టు పనులు పూర్తి చేసి, జాతికి అంకితం ఇచ్చేలా లక్ష్యం నిర్దేశించుకోవాలని సీఎం చంద్రబాబు అధికారులు, గుత్తేదారులకు సూచించారు. ప్రాజెక్టు నిర్మాణ పనుల పరిశీలన అనంతరం ఆయన వారితో సమీక్ష నిర్వహించారు. ప్రధాన డ్యామ్, అనుసంధాన పనుల తదితర అన్ని పనుల గుత్తేదారులు హాజరయ్యారు. ఎడమ కాలువకు సంబంధించిన ఒక ప్యాకేజీ గుత్తేదారు హాజరు కాలేదు. దీంతో ప్రాజెక్టు పనులను సమయానికి పూర్తి చేయకుంటే గుత్తేదారులను బ్లాక్‌లిస్ట్‌లో పెట్టేందుకు సైతం వెనుకాడనంటూ సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎడమ కాలువ పనుల పురోగతిలో వెనుకబడటంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. కుమ్మరలోవ గ్రామాన్ని తరలించడంలో సమస్య ఉన్నందున మార్చిలోగా ఇబ్బందులను అధిగమించి, పనులు వేగవంతం చేస్తామని ఎడమ కాలువ అధికారులు సమాధానం ఇచ్చారు.

ప్రధాన డ్యాంతో పాటు, ఎడమ, కుడి కాలువలతో పాటు ప్రాజెక్టు పూర్తి చేసేందుకు ఎంత విలువైన పనులు ఉన్నాయని అధికారులను సీఎం ప్రశ్నించారు. దీనిపై అధికారుల దగ్గర సరైన లెక్కలు లేకపోవడంతో మీరు అన్ని లెక్కలతో సిద్ధంగా ఉండాలి కదా.. కేంద్రం నిధులు ఇస్తుందని అలసత్వం వద్దు అని హెచ్చరించారు. 45.72 కాంటూరు, పోలవరం డిస్ట్రిబ్యూటరీలకు సంబంధించిన డీపీఆర్‌లు సిద్ధం చేయాలని సూచించారు. పునరావాసంలో అవకతవకలకు తావు లేకుండా అర్హులందరికీ సాయం అందేలా, అనర్హులకు అవకాశం లేకుండా చేయాలని ఆదేశించారు. బట్రస్ డ్యాం పూర్తి చేసేందుకు రూ.82 కోట్లు, ప్రాజెక్టు అత్యవసర పనులకు రూ.400 కోట్లు, భూసేకరణ, పునరావాసానికి రూ.486 కోట్లు నిధులు అత్యవసరంగా కావాలని ఇంజినీరింగ్ అధికారులు సీఎం దృష్టికి తీసుకువెళ్లారు.

## అధునాతన నిఘా డ్రోన్‌ల వ్యవస్థను పరిశీలించిన కిమ్

(మొదటిపేజీ తరువాయి)

డ్రోన్‌లను ఆయన పరిశీలిస్తున్న ఫొటోలను ఉత్తర కొరియా వార్తాసంస్థ గురువారం విడుదల చేసింది. భూమిపై, సముద్రంలో వ్యూహాత్మక లక్ష్యాలను, శత్రు కార్యకలాపాలను గుర్తించే సామర్థ్యం కలిగిన అత్యాధునిక నిఘా డ్రోన్‌ల పరీక్షను కిమ్ పర్యవేక్షించినట్లు మీడియా వెల్లడించింది. ''ఆయుధాల ఆధునికీకరణలో మానవరహిత అస్త్రాలు, కృత్రిమ మేధస్సు సాంకేతికతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలి. వీటి ఉత్పత్తులను మరింత పెంచాలి'' అని ఈ సందర్భంగా అధికారులను కిమ్ ఆదేశించినట్లు పేర్కొంది.

## శ్రీధర్‌బాబు వర్సెస్ మహేశ్వర్‌రెడ్డి

హైదరాబాద్: రాష్ట్రంపై అప్పులభారం పాపంలో తొలి ముద్దాయి భారాస అయితే రెండో ముద్దాయి కాంగ్రెస్ అని భాజపా శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి అన్నారు. ద్రవ్య వినిమయ బిల్లుపై అసెంబ్లీలో గురువారం జరిగిన చర్చలో భాగంగా ఆయన మాట్లాడారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి గురించి తెలిసి కూడా కాంగ్రెస్ పార్టీ అనేకానేక హామీలిచ్చిందని, ఇప్పుడు ఏ పథకాన్ని ఎత్తేస్తారో తెలియని పరిస్థితి ఉందన్నారు. రాష్ట్ర మంత్రివర్గంపై మోసం కేసు పెట్టాలంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఇందులో తొలి కేసు కాంగ్రెస్ మ్యానిఫెస్టో కమిటీ ఛైర్మన్ శ్రీధర్‌బాబుపైనే పెట్టాలన్నారు. దీనిపై శాసనసభ వ్యవహారాలశాఖ మంత్రి శ్రీధర్‌బాబు అభ్యంతరం తెలిపారు. ఈ సందర్భంగా ఇద్దరి మధ్య వాగ్వాదం జరిగింది. '2 కోట్ల ఉద్యోగాలిస్తామని, ప్రతి ఒక్కరి బ్యాంకు ఖాతాల్లో రూ.15 లక్షలు వేస్తామని చెప్పి కేంద్రంలో అధికారంలోకి వచ్చిన భాజపా ఆ పని చేసిందా? కేంద్రంపై ఏ కేసులు పెట్టాల'ని మంత్రి నిలదీశారు. భాజపా మ్యానిఫెస్టోలో రూ.15 లక్షల హామీ ఉంటే ఏ శిక్షకైనా తాను సిద్ధమైనని మహేశ్వర్‌రెడ్డి బదులిచ్చారు.

## రోబోటిక్ ట్రాన్స్‌ప్లాంటేషన్ తో చరిత్రకెక్కిన నిమ్స్ దవాఖాన

(మొదటిపేజీ తరువాయి)



రామారెడ్డి సమయం తో వారి అభిప్రాయాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ రాంరెడ్డి మాట్లాడుతు దక్షిణ భారతదేశంలోనే మొదటి సారిగా ప్రభుత్వ ఆసుపత్రిలో రోబోటిక్ ద్వారా కిడ్నీ మార్పిడి చేసినట్టు తెలిపారు. ల్గొండకు చెందిన 33 ఏళ్ల వ్యక్తి దాదాపుగా పది సంవత్సరాలు క్రితమే ఎండ్ స్టేజ్ మూత్రపిండ వ్యాధితో పోరాడుతున్నాడు. 2017లో అతనికి మూత్రపిండ మార్పిడి చేయించుకున్న తర్వాత తిరిగి కొన్ని సంవత్సరాలుకు సమస్య వచ్చింది. రెండవ మార్పిడి అవసరం అయింది. ఈసారి, అతను కాడవెరిక్ కిడ్నీని పొందాడు. ఇది మునుపటి శస్త్ర చికిత్స కారణంగా చాలా క్లిష్టతరమైన సర్జరీగా చెప్పాలి. దీనితో అతనికి రెండువసారి సర్జరీ చేసి మరోసారి పునర్జన్మను ప్రసాధించారు. ప్రస్తుతం రోగి కోలుకుంటున్నాడు అని తెలిపారు. రోబొటిక్ ద్వారా సర్జరీ చేయడం వలన కోలుకొనే సమయం చాలా తగ్గుతుంది అని చెప్పారు. నిమ్స్ ఆసుపత్రి ఎప్పటికప్పుడు సాంకేతికతను అంది పుచుకుంటుందనీ దాంతో పాటుగా టీం వర్క్ తో పని చేస్తున్నామన్నారు. కిడ్నీ సమస్యలు రాకుండా ఉండాలి అంతే ఖచ్చితంగా జాగ్రత్తలు పాటించాలని, సంవత్సరానీకి ఒక్కసారి ప్రతి ఒక్కరు రక్త పరీక్షలు చేయించుకోవాలన్నారు. నిమ్స్ లో 2000 కు పైగా కిడ్నీ మార్పిడి చేశామని అన్నారు.




## చలివేంద్రం.. ప్రారంభించిన సిద్ధార్థ ముదిరాజ్

**అంబర్ పేట, మార్చి 27, సమయం న్యూస్:** ఈ వేసవి కాలంలో ఎండలు తీవ్రంగా మండుతుండడంతో ప్రజల దాహర్ది తీర్చడం కోసం అంబర్ పేట్ డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షులు సిద్ధార్థ ముదిరాజ్ గారు తన కార్యాలయం ముందు ఈ రోజు చలివెంద్రాన్ని ప్రారంభించారు. కార్యక్రమం లో సీనియర్ నాయకులు లవంగు ఆంజనేయులు, ఆకుల మల్లేష్, నజయ్ ముదిరాజ్, నరేంద్ర ముదిరాజ్, మహేష్ గౌడ్, సురేష్ ముదిరాజ్, దశరథ్, రాజేష్, కాశి తదితరులు పాల్గొన్నారు.

## సొంత నిధులతో ఆలయం నిర్మించిన.. కాలేరు



**అంబర్ పేట, మార్చి 27, సమయం న్యూస్:** అంబర్ పేట నియోజకవర్గం ,బాగ్ అంబర్ పేట డివిజన్, చెంచు బస్తి లో శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి ఆలయం నిర్మించిన ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ గారు. నియోజకవర్గంలో ఎల్లప్పుడూ ఎన్నో రకాలుగా సహాయ, సహకారాలు అందిస్తూ మానవత్వాన్ని చాటుకుంటున్నారు. దేవాలయాల నిర్మాణాలకు ఆర్థిక సహాయం అందిస్తూనే మరోవైపు వివిధ బస్తీలలో ఆలయాలను నిర్మించారు. నియోజకవర్గంలో పూజారులకు ప్రతినెల వేతనాలు చెల్లిస్తున్నారు. ఈరోజు ఉదయం చెంచుబస్తీలో స్వంత నిధులు 15 లక్షల రూపాయలతో శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయాన్ని నిర్మించి ఎమ్మెల్యే కాలేరు దంపతులు ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో బాగ్ అంబర్ పేట డివిజన్ కార్పొరేటర్ పద్మా వెంకట్ రెడ్డి గారు, బిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు చంద్రమోహన్, సీనియర్ నాయకులు వెంకట రెడ్డి, పులిజాల గెల్వయ్య, మిర్యాల రవీందర్, రమేష్ నాయక్ మరియు బస్తివాసులు పాల్గొన్నారు.

## ఘనంగా నర్సాపూర్ కాంగ్రెస్ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి జన్మదిన వేడుకలు

**వెల్దుర్తి మార్చి 27 , సమయం న్యూస్ :** మెదక్ జిల్లా వెల్దుర్తి మండల కేంద్రంలో నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ టి పి సి సి రాష్ట్ర కార్యదర్శి ఆవుల రాజు రెడ్డి జన్మదిన వేడుకలు కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఆవుసుల మల్లేశం చారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ నాయకులు మరియు కార్యకర్తల మధ్యలో కేక్ కట్ చేసి కార్యకర్తలు మిఠాయిలు పంచుతూ సంబరాలు చేసు కున్నారు. నర్సాపూర్ నియోజకవర్గ ప్రజలు మరియు కార్యకర్తలకు అను నిత్యం అండగా ఉంటున్న కాంగ్రెస్ నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజు రెడ్డి కలకాలం ఆయురారోగ్యాలతో మంచిగా ఉండాలని ఆ భగవంతున్ని మన స్ఫూర్తిగా కోరుకుంటున్నామని పట్టణ అధ్యక్షుడు మల్లేశం చారి తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మహేష్ రెడ్డి, జిల్లా నాయకుడు నరేందర్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ సుధాకర్ గౌడ్, మాజీ మండలాధ్యక్షుడు నరసింహారెడ్డి, మాజీ జెడ్పిటిసి సభ్యుడు ఆంజనేయులు కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.





## వెల్దుర్తి మండల కేంద్రంలో అక్రమంగా నిలువ ఉంచిన ఇసుక కుప్పలు వేలం

వెల్దుర్తి మార్చి 27, సమయం న్యూస్ : వెల్దుర్తి మండల కేంద్రంలో ఫిబ్రవరి నెల లో అక్రమంగా ఇసుక తరలిస్తున్నారన్న విషయం తెలుసు కున్న వెల్దుర్తి మండల రెవెన్యూ అధికారులు హల్ది వాగు ప్రక్కన ఉన్న ఉప్పల కిషన్ పొలం వద్ద డంపుగా ఉన్న ఇసుక (13 ) ట్రిప్పుల కుప్పల వద్దకు చేరుకొని ఆ యొక్క ఇసుక కుప్పలను సీజ్ చేసిన విషయం తెలిసినదే, డంపు చేసిన ఇసుక కుప్పలను సీజ్ చేసిన అధికారులు ఏప్రిల్ మూడో తేదీన ఉదయం 11 గంటలకు అట్టి ఇసుక కుప్పలను ప్రభుత్వ ఆదేశానుసారం ఉప్పల కిషన్ పొలం వద్దనే వేలం నిర్వహిస్తున్నామని వేలంపాటలో పాల్గొనవలసిన వారు ముందుగానే 2000 రూపాయలు డిపాజిట్ చేయవలసిందిగా వెల్దుర్తి మండల రెవెన్యూ అధికారి కృష్ణ మీడియా తో గ్రామస్తులకు తెలియజేశారు.

## ఘనంగా ఆవుల రాజిరెడ్డి జన్మదిన వేడుకలు





**నర్సాపూర్ మార్చ్ 27 ( సమయం న్యూస్) :** నర్సాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి జన్మదిన వేడుక ఘనంగా నిర్వహించారు .జన్మదిన సందర్భంగా గురువారం కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు బొంత పల్లి టోల్ ప్లాజా వద్ద నుండి వందల సంఖ్యలో కార్లలో నర్సాపూర్ పట్టణ సమీపంలో మల్లన్న గుడి దగ్గరికి వచ్చి అక్కడ మల్లన్న స్వామికి పూజలు నిర్వహించిన అనంతరం కాంగ్రెస్ నాయకులతో ర్యాలీగా నర్సాపూర్ కి బయలుదేరారు కార్యకర్తలు జై కాంగ్రెస్ జై రాజిరెడ్డి నినాదాలు చేస్తూ నర్సాపూర్ బస్టాండ్ సమీపంలో రాజి రెడ్డికి క్రేన్ సహాయంతో భారీ గజమాల ను సమర్పించారు ఈ ర్యాలీగా సాయి కృష్ణ ఫంక్షన్ హాల్ వరకు వెళ్లి అక్కడ సమావేశం నిర్వహించారు. రాజ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయుటకు నర్సాపూర్ నియోజకవర్గ ప్రజలే కాకుండా వివిధ నియోజకవర్గాల కార్యకర్తలు అధిక సంఖ్యలో రావడంతో అదుపు చేయలేక పోయారు. రాజిరెడ్డి అభిమానులు జన్మదిన సందర్భంగా రక్తదానం చేశారు, ఆవుల రాజిరెడ్డి మీద రాసిన పాట సిడి ని జిల్లా గ్రంథాలయ చైర్మన్ సుహాసిని రెడ్డి మరియు నాయకుల తో కలిసి సిరి ఆవిష్కరణ చేయడం జరిగింది. రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు మండలాల కాంగ్రెస్ అధ్యక్షులు ఉపాధ్యక్షులు మండలం కార్యకర్తలు ప్రజలు అధిక సంఖ్యలో వచ్చి రాజు రెడ్డి గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.



## ప్రేమ్ నగర్ లో పర్యటించిన కార్పొరేటర్

**అంబర్ పేట, మార్చి 27, సమయం న్యూస్:** అంబర్ పెట్ డివిజన్ ప్రేమనగర్ లో పర్యటించిన అంబర్ పెట్ కార్పొరేటర్ ఇ.విజయ్ కుమార్ గౌడ్ గారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ స్థానిక బస్తీ ప్రజలతో కలిసి ప్రేమనగర్ లో పర్యటించి స్థానికంగా డ్రైనేజ్ మ్యాన్ హోల్స్ పడైపోవడంతో, వెంటనే సంబంధిత అధికారులు సిబ్బందితో మాట్లాడి వీలైనంత త్వరగా నూతన మ్యాన్ హోల్స్ డెక్కన్ లని ఏర్పాటు చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక బస్తీ ప్రజలు బిఆర్ఎస్ పార్టీ నాయకులు సం తోష్ చారి, మమత, భూలక్ష్మి,శోభ మౌనిక, పి.శోభ,నశ్రీన్ తదితరులు పాల్గొన్నారు.

## అందరినీ ఆపదలో ఆదుకునే ఆ హనుమంతునికి
## ఆపద వస్తే కనీసం పరామర్శ కూడా నోచుకోని వైనం

**: గత 20 సంవత్సరాల నుంచి పార్టీ కోసం కష్టపడ్డా నాయకున్ని కనీసం పరామర్శించకపోవడం విడ్డూరమని ఆవేదన వ్యక్తం చేస్తున్న ద్వితీయ స్థాయి టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు**





**వెల్దుర్తి మార్చి 27, సమయం న్యూస్:** వెల్దుర్తి ఉమ్మడి మండల బిఆర్ఎస్ తెలంగాణ రాష్ట్ర ఉద్యమ కాలంలో ఉన్నదే 8 మంది టిఆర్ఎస్ నాయకులు ఎన్నో అవమానాలు ఓటములు చవిచూసిన ఆ 8 మంది నాయకులు, తెలంగాణ ప్రభుత్వం ఏర్పడ్డాక కనీసం మా పరిస్థితులన్న బాగుంటాయి అన్న ఆలోచనతో తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక వచ్చిన మూడు ఎలక్షన్లలో ఏటువంటి పదవులు మరియు ఆర్థికంగా అశించకుండా పనిచేసిన నాయకులలో ఒకరు ఆరెగూడెం గ్రామ యువ నాయకుడు గతంలో మూడుసార్లు ఏకగ్రీవంగా టిఆర్ఎస్ వెల్దుర్తి పట్టణ అధ్యక్షుడిగా పనిచేసిన వెన్నవరం హనుమంత రెడ్డి దీనగాత. తెలంగాణ ఉద్యమ సమయంలో వెల్దుర్తి ఉమ్మడి మండలం లో పార్టీ కోసం అహర్నిశలు కృషి చేసిన మండల కేంద్రంలో కొంతమంది నాయకులు మాత్రమే వారిలో పార్టీ కోసం తన సొంత పనులను సైతం పక్కనపెట్టి పార్టీ కోసం పార్టీ నాయకుల కోసం కృషి చేసిన నాయకుడు ఆరెగూడెం గ్రామ నివాసి వెన్నవరం హనుమంత్ రెడ్డి.రాష్ట్రం ఏర్పడ్డాక నర్సాపూర్ నియోజకవర్గంలో టిఆర్ఎస్ నాయకుడ్ని శాసనసభ్యులుగా గెలిపించుకున్నాక, ఇంత కష్టపడ్డ మాకు పార్టీ నుంచి ఏదైనా అవకాశం రాకపోతదని అట్లనే పార్టీ కోసం కష్టపడ్డ వాళ్ళు కొంతమంది. నిస్వార్ధంగా అదే పార్టీ ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్రము ఏర్పడ్డాక అసెంబ్లీ ఎన్నికల్లో అప్పటి మాజీ శాసనసభ్యులు చిలుముల మధన్ రెడ్డి గెలుపు కోసం ఎంతో కష్టపడ్డారు. ఆ తర్వాత జరిగిన రెండు ఎలక్షన్లలో కూడా అదే కసితో పనిచేసే వాళ్ళను కూడా గెలిపించుకొని వాళ్ల గెలుపు చూసి ఎవరెస్టు శిఖరం అంత ఎత్తుకు ఎదిగిన కార్యకర్తలు ఎందరో కానీ వాళ్లు మాత్రం గెలిచేంత వరకే ఆ తర్వాత కార్యకర్తలను పట్టించుకున్న నాధుడే లేదు అని ఆవేదన వ్యక్తం చేసిన వెన్నవరం హనుమంత్ రెడ్డి. తన ఆరోగ్య పరిస్థితులు గత 8 నెలల కాలం నుండి ఏ మాత్రం బాగాలేవని ఆరోగ్య పరిస్థితితోపాటు ఆర్థిక పరిస్థితులు కూడా బాగాలేవని 20 సంవత్సరాల నుంచి పార్టీ కోసం పని చేసిన కనీసం నన్ను పలకరించడానికి నేను పని చేసి గెలిపించిన ఒక నాయకుడు కూడా రాలేదని ఆవేదన వ్యక్తం చేశాడు. నేను ఏ ఒక్క నాయకుని దగ్గర గాని డబ్బు కోసం ఆశించలేదని కనీసం వాళ్ళ ఓదార్పు మాత్రమే కోరుకుంటున్నాను అని సిరి న్యూస్ తో ఆవేదన వ్యక్తం చేశారు. గత అనుభవాలను సిరి న్యూస్ తో చెబుతూ కన్నీటి పర్వతమైన హనుమంత్ రెడ్డి. ఇప్పటికైనా నాయకులు తనకోసం కష్టపడ్డ కార్యకర్తలను కడుపులో పెట్టుకొని చూసుకోవాలని ఉమ్మడి వెల్దుర్తి మండలం ద్వితీయ శ్రేణి టిఆర్ఎస్ కార్యకర్తలు నాయకులు కోరుకుంటున్నారు.

## ఓటిస్ ద్వారా ఆస్తి పన్ను చెల్లింపునకు ఇంకా నాలుగు రోజులే గడువు

- **బకాయి ఉన్న ఆస్తిపన్ను చెల్లించండి - వడ్డీ పై 90 శాతం రాయితి పొందండి: కమిషనర్ ఇలంబర్తి**

హైదరాబాద్ మార్చి 27: జిహెచ్ఎంసి కల్పించిన వన్ టైమ్ స్కీమ్ (OTS) పథకానికి ఇంకా నాలుగు రోజులే గడువు ఉందని జీహెచ్ఎంసీ కమిషనర్ ఇలంబర్తి ఒక ప్రకటనలో తెలిపారు. 202425 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఈ నెల 31లోపు బకాయి ఉన్న ఆస్తిపన్నును చెల్లించి, ఓటిఎస్ ద్వారా వడ్డీ పై 90 శాతం పన్ను రాయితి పొందాలని సూచించారు. ఆస్తిపన్నును ఆన్లైన్, సిటీజన్ సర్వీస్ సెంటర్లు, ఈ సేవా కేంద్రాల ద్వారా చెల్లించవచ్చునని, సర్కిల్ ,హెడ్ ఆఫీస్ లో ఉన్న సిటిజన్ సర్వీస్ సెంటర్లు ఉదయం 8 గంటల నుండి రాత్రి 11 గంటల వరకు పనిచేస్తాయని ఆయన తెలిపారు. అలాగే ఇంటి వద్దకు వచ్చే బిల్ కలెక్టర్లకు కూడా నేరుగా ఆస్తిపన్ను చెల్లించి,రాయితితో కూడిన రశీదులను పొందాలన్నారు. అంతే కాకుండా ఆన్ లైన్, మైజిహెచ్ఎంసి యాప్ ద్వారా ఆస్తి పన్ను చెల్లించే వెసులుబాటు ఉందన్నారు. బకాయి ఉన్న ఆస్తి పన్ను పై 90 శాతం రాయితీ అవకాశాన్ని వినియోగించుకోవాలని కమిషనర్ సూచించారు. పన్ను చెల్లించిన వారు నగర అభివృద్ధికి దోహద పడిన వారవుతారని కమిషనర్ కోరారు.

## సంపాదకీయం

# వ్యవసాయ సంక్షోభ సవాళ్లు !

వ్యవసాయాభివృద్ధికి ఎంతచేసినా తక్కువే. ధాన్యం పండిస్తున్న రైతన్నలను కాపాడుకుంటేనే మనకు నోట్లోకి ముద్దపోతుంది. కార్పోరేట్ కంపెనీలను మించి వారికి రాయితీలు ఇవ్వడం కూడా మంచిదే. వ్యవసాయికంగా దేశాన్ని బలోపేతం చేస్తే.. అనుబంధరంగాలను ప్రోత్సహిస్తే దేశంలో ఆకలిచావులు ఉండవు. ధాన్యానికి కొదవ ఉండదు. పండిన పంటలను తక్కువ ధరలకు ప్రజలకు అందించేలా కూడా కార్యాచరణ ఉండాలి. ఈ విషయంలో కేంద్ర రాష్ట్రాలు కలిసి వ్యవసాయాభివృద్ధికి, రైతుల సంక్షేమానికి బృహత్ ప్రణాళిక రచించాలి. వ్యవసాయానికి ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ఉచిత విద్యుత్ ఇస్తున్నారు. సబ్సిడీలు అందిస్తున్నారు. ధాన్యం సజావుగానే కొంటున్నామని అంటున్నారు. పాలకులు, ప్రతిపక్ష నేతలు రైతుజపం చేస్తున్నా వారి జీవితాలు మాత్రం బాగుపడడం లేదు. నిరతంర ఉచిత విద్యుత్ ఇస్తున్న తెలంగాణ తరహాలో దేశవ్యాప్తంగా ఇస్తామని అప్పట్లో కెసిఆర్ ప్రకటించారు. అయితే ఇదొక్కటే సరిపోదు. నదుల అనుసంధానం ద్వారా ముందుగా నిరంతరంగా నీటి సరఫరా జరగాలి. ఎరువులు, విత్తనాలను అందుబాటులో ఉంచాలి. పండిరచిన పంటలను సక్రమంగా కొనుగోలు చేయాలి. పంటలు కొనుగోల చేయకుండా ఉచిత విద్యుత్,నీటితీరువా రద్దు, రైతుభరోసా వంటి కార్యక్రమాలు అమలు చేసినా లాభం లేదు. ఇకపోతే ఉచిత విద్యుత్ ఇస్తున్న కారణంగా... సరఫరాకు తగ్గట్లుగా ఉత్పత్తి కూడా ముఖ్యమే. దేశంలో సరిపడా విద్యుత్ ఉందా లేదా అన్న ఆలోచన చేయాలి. ఉత్పత్తి అవకాశాలు పెంచుకోవాలి. సోలార్ విద్యుత్‌కు ప్రాధాన్యం ఇవ్వాలి. అప్పుడే విద్యుత్ సమృద్ధిగా లభ్యత కాగలదు. అనేక గ్రామాలకు, ఇప్పటికీ విద్యుత్ సరఫరా లేదు. అలాంటప్పుడు పంపిణీతో పాటు, లభ్యత కూడా సవాల్ కానుంది. ముందుగా దేశంలో నిరంతర విద్యుత్ ఉత్పత్తి కోసం కృషి జరగాలి. ఉన్న విద్యుత్‌ను ఇప్పుడు సరఫరా చేయడానికే సరిపోదు. విద్యుతు ఉత్పాదకత పెంచకుండా ఉచిత విద్యుత్ సాధ్యం కాదని కూడా పాలకులు తెలుసుకోవాలి. అయితే రైతుల ఆత్మహత్యలపై నివేదికలను పట్టించుకోవడం లేదు. అధికశాతం ప్రజల జీవనాధారమైన వ్యవసాయరంగం పట్ల, రైతుల పట్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బాధ్యతా రహితంగా వ్యవహరిస్తున్నాయన్న విమర్శలు ఉన్నాయి. విద్యుత్ నియంత్రణ బిల్లుకు నడుం బిగించిన కేంద్రం రాష్ట్రాలపై ఒత్తిడి తెస్తోందన్న విమర్శలు ఉన్నాయి. విద్యుత్ నియంత్రణ అంతా ఇక కేంద్రం చేతిలోకి వెళితే రాష్ట్రాలపై విద్యుత్ భారం తడిసి మోపెడు కానుంది. వ్యవసాయ రంగంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని, అగ్రి బేసడ్, ప్రాసెసింగ్ పై దృష్టి పెట్టామని, వంటనూనె గింజల ఉత్పత్తిపైనా ప్రధాని మోడీ గతంలో చేసిన ప్రకటన ఎలాంటి పురోగతి సాధించలేదు. ఎందుకంటే ఏడున్నరేళ్లుగా ఈ రంగంలో మార్పులు ఉంటే అన్నధాన్యాల ధరలు దిగి రావాలి. కానీ అలాంటి దేమీ లేదు. నిజానికి రైతులు ఉద్యమించడం వల్ల..మోడీ సాగుచట్టాలను ఉపసంహరించు కున్నారు. ఇప్పటికీ ధాన్యం కొనుగోళ్లు సాగక రైతులు ఆందోళనకు గురవుతున్నా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించు కోవడం లేదు. ఇంతకన్నా నిర్లక్ష్యం మరోటి ఉండదు. ఆరుగాలం కష్టించి పంటలు పండిస్తున్న రైతులు కాడి దించితే మనకు కడుపులో ముద్దకూడా దిగదని గుర్తించాలి.ఈ కార్పోరేట్ల ఉత్పత్తులు మన ఆకలి తీర్చవని తెలుసుకోవాలి. రైతులకు సంబంధించి తీసుకుంటున్న చర్యలు ఫలితం ఇవ్వడం లేదు. ఇలాంటి సందర్భంలో రైతులకు మేలు చేయాలనుకుంటే సాగుచట్టాలపై విస్తృతంగా దేశవ్యాప్తంగా కాకున్నా కనీసం పార్లమెంటులో చర్చ సాగేది. నిజానికి దేశంలో నూనెగింజల ఉత్పత్తి పెరిగితే నూనెధరల పెరుగుదల జరిగేది కాదు. అందుకే వ్యవసాయ రంగం పురోగమించ డానికి తీసుకుంటున్న చర్యలు మాత్రం గొప్పగా లేవనే చెప్పాలి. ప్రధానంగా దిగుబడులు తీవ్రంగా దెబ్బతీస్తున్నా వాటిని నిరోధించి, దేశీయంగా వ్యవసాయ ఉత్పత్తులను ప్రోత్సహించడంలో కేంద్రం విఫలం అవుతోంది. వ్యవసాయ ఉత్పత్తుల దిగుమతులను తగ్గించి, సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహించడం, గిట్టుబాటు ధరలు కల్పించడం వంటివన్నీ మాటలకే పరిమితం అయ్యాయి. దేశంలో వ్యవసాయరంగం అత్యంత సంక్షోభంలో కూరుకుని పోయి ఉన్న సమయంలో ఈ భారీ దిగుమతులు జరగడం గమనార్హం. చెప్పాలంటే, ఇంత భారీ మొత్తం దిగుమతుల కోసం ఖర్చు చేయకుండా, భారతీయ రైతారగంపై ఖర్చు చేసి ఉంటే పరిస్థితి ఎంతోకొంత మెరుగుపడి ఉండేది. అన్ని ప్రభుత్వాలూ రైతన్నను ఆదుకోవడం గురించీ, వ్యవసాయాభివృద్ధి గురించీ గొప్ప ఉపన్యాసాలు, హామీలు ఇవ్వడంతోనే సరిపెడు తున్నాయనే విషయం వాస్తవ పరిస్థితులను గమనించినప్పుడు అర్థం అవుతుంది. కేవలం ఒక్క సంవత్స రంలోనే దేశీయ వ్యవసాయానికి కేటాయించిన బడ్జెట్‌కన్నా మూడు రెట్లు ఎక్కువగా ఆహార ధాన్యాలను మనం దిగుమతి చేసుకున్నామంటే, మన నేతలు ఆ రంగం పట్ల ఎంత శ్రద్ధ పెడుతున్నారో అర్థమవుతుంది. హరిత విప్లవం నుంచి లబ్ధిపొంది, ఆహార ధాన్యాలలో స్వయం సమృద్ధిని సాధించిన దేశం ఇప్పుడు ఆ ఫలాలను నిర్లక్ష్యంగా జారవిడుచుకుంటూ, ఆహార ధాన్యాల దిగుమతిదారు అవుతోంది. పసుపు విప్లవాన్ని అది కావాలని ధ్వంసం చేసిన కారణంగా ఏర్పడిన ఫలితాల నుంచి మనం ఎలాంటి పాఠాలనూ నేర్చుకోలేదు. వంట నూనెల విషయంలో ఈ విప్లవం కారణంగా స్వయం సమృద్ధి సాధించిన మనం దశలవారీగా దిగుమతి సుంకాన్ని దాదాపుగా సున్నాకు దించిన నేపథ్యంలో మార్కెట్లోకి దిగుమతి ఉత్పత్తులు వెల్లువలా వచ్చిపడ్డాయి. వంట నూనెలు 60 శాతం దిగుమతి చేసుకుంటున్నాం. పెరుగుతున్న ఆహార ధరలను నియంత్రించేందుకు దిగుమతులు అవసరమన్న వాదనను అడ్డం పెట్టుకొని, విధానకర్తలు చౌకైన, సబ్సిడీ ఇచ్చిన వ్యవసాయ ఉత్పత్తుల దిగుమతులను అనుమతిస్తున్నారు. దేశంలో మంచి పంటలు పండి నప్పటికీ, దిగుమతులు వెల్లువలా వచ్చి పడుతున్నాయి. దిగుమతులు ఎంత ఎక్కువగా వచ్చి పడితే, అది అంతగా సన్నకారు రైతుల జీవనోపాధిపై వేటు పడుతుంది. తమ ఉత్పత్తిని అమ్ముకోలేక, సన్నకారు రైతులు వ్యవసాయాన్ని వదిలి, చిన్నచిన్న ఉద్యోగాల కోసం పట్టణ ప్రాంతాలకు వలుసపెడుతున్నారు. దేశంలో ఉపాధి సృష్టి జరుగని పరిస్థితిలో, సన్నకారు రైతులను పట్టణాలకు వెళ్ళే పరిస్థితులు సృష్టించడమన్నది ఆర్థికంగా అర్థరహితమైన విషయం.

# అప్పుల బాధతో యువకుడు ఆత్మహత్య

రాయపోల్. సమయం న్యూస్ 27 : అప్పుల బాధ భరించలేక పురుగుల మందు తాగి యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన రాయపోల్ పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం చోటుచేసుకుంది. పోలీసులు, మృతుని భార్య తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రం రాయపోల్ గ్రామానికి చెందిన మహమ్మద్ షాదుల్లా (33). బిజినెస్ చేస్తూ జీవిస్తూండేవాడు. గత కొన్ని రోజుల క్రితం షాదుల్లా ఇంటి నిర్మాణం కోసం ఓ ప్రైవేట్ బ్యాంకులో రూ.7 లక్షలు అప్పుగా తీసుకున్నాడు. ఇట్టి రూపాయలు నెలకు బ్యాంకుకు రూ.18 వేలు చెల్లించాలి. కానీ వ్యాపారం నడవకపోవడం వల్ల నెలనెలకు



అప్పు కట్టడం ఇబ్బందికరంగా మారింది. దీంతో బాధపడుతూ ఉండేవాడు. మంగళవారం మధ్యాహ్నం ఇంట్లో నుండి బయటకు వెళ్ళాడు. ఎంతకీ తిరిగి రాకపోవడంతో భార్య షాదుల్లాకు ఫోన్ చేసింది. అతని ఫోను వేరే వ్యక్తి లిఫ్ట్ చేసి మీ భర్త మంతూరు గ్రామ శివారులో పురుగుల మందు సేవించి పడి ఉన్నాడని అతడిని 108 అంబులెన్స్ ద్వారా గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తున్నామని తెలిపారు. వెంటనే భార్యతో పాటు కుటుంబ సభ్యులు గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లారు. అక్కడ చికిత్స అందించిన తర్వాత మెరుగైన వైద్యం కోసం సికింద్రాబాద్లోని గాంధీ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందిన అనంతరం బుధవారం ఇంటికి రాగ గురువారం తెల్లవారుజామున ఆరోగ్యం మళ్లీ క్షీణించడంతో సికింద్రా బాద్ లోని గాంధీ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ గురువారం మృతి చెందారు. మృతుని భార్య మహమ్మద్ సల్మా బేగం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రఘుపతి తెలిపారు. చిన్నతనంలో షాదుల్లా మృతి చెందడంతో రాయపోల్ గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి. వారిది నిరుపేద కుటుంబం రెక్కాడితే కానీ డొక్కాడని నిరుపేద కుటుంబం భార్యతో పాటు ఇద్దరు కూతుర్లు ఉన్నారు. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతున్నారు.

## ముజ్గి ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని
# ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్ మార్చి27 (సమయం న్యూస్):** ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ ఆసుపత్రులలో మెరుగైన వైద్య చికిత్సలు అందించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ వైద్యాధికారులను ఆదేశించారు. గురువారం నిర్మల్ గ్రామీణ మండలం ముజ్గి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్నీ కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. బయోమెట్రిక్ హాజరు, ఇన్ పెషేంట్ వార్డు, ఆయుష్ క్లినిక్, డ్రగ్స్ స్టోరూం లను సందర్శించి, రిజిస్టర్లను పరిశీలించారు. అందిస్తున్న వైద్య సేవలు, రోగులకు లభిస్తున్న సదుపాయాలపై వైద్యులకు, సిబ్బందికి పలు సూచనలు చేసారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ ఆసుపత్రుల్లో రోగులకు మెరుగైన వైద్య చికిత్సలు అందించాలని ఆదేశించారు. వైద్యం



కోసం వచ్చే ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని వసతులు కల్పించాలని, ఆసుపత్రుల్లో సరిపడినన్ని బెడ్లు, మందులు, ఇతర వైద్య పరికరాలు అందుబాటులో ఉండాలని సూచించారు. అందిస్తున్న వైద్యచికిత్సలు, మందులను రోజువారీగా రిజిస్టర్ లలో నమోదు చేయాలన్నారు. వైద్యులు, సిబ్బంది తప్పనిసరిగా సమయపాలనను పాటించాలని, విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఆసుపత్రిలో నిరంతరం పరిశుభ్రతను పాటించాలని, ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. అనంతరం చికిత్స కోసం వచ్చిన రోగులతో కలెక్టర్ మాట్లాడుతూ, ఆసుపత్రిలోని సౌకర్యాలు, అందిస్తున్న చికిత్సల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్ఓ రాజేందర్, వైద్యశాఖ అధికారులు శ్రీనివాస్, రవీందర్, తహసీల్దార్ సంతోష్, ఎంపిడిఓ గజానంద్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# నిర్దేశించుకున్న లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలి

- **రాష్ట్ర పంచాయతీ శాఖ కార్యదర్శి డీ.ఎన్.లోకేష్ కుమార్**
- **50% కొనుగోలు కేంద్రాలను మహిళా సంఘాల ద్వారా ఏర్పాటు చేయండి**
- **పెండింగ్ కమిషన్ బకాయిలు ఐకెపి కేంద్రాలకు చెల్లించేలా చర్యలు**
- **వృద్ధాప్య ఫించన్ దారులు మరణిస్తే కుటుంబంలో మరొకరికి ఫించన్ మంజూరు వెంటనే చేయాలి.**
- **స్టిచ్చింగ్ కేంద్రాల ద్వారా ప్రైవేటు ఆర్డర్లు సైతం చేపట్టాలి**
- **సెర్ఫ్ కార్యక్రమాల పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన రాష్ట పంచాయతీ రాజ్ శాఖ కార్యదర్శి డి యస్ లోకేష్ కుమార్**

**పెద్దపల్లి మార్చి27 (సమయం న్యూస్):** సెర్ఫ్ క్రింద నిర్దేశించుకున్న లక్ష్యాలను సకాలంలో పూర్తి చేసేందుకు అధికారులు కృషి చేయాలని రాష్ట్ర పంచాయతీ శాఖ కార్యదర్శి డీ.ఎన్. లోకేష్ కుమార్ అన్నారు. గురువారం రాష్ట్ర పంచాయతీ శాఖ కార్యదర్శి డీ.ఎన్. లోకేష్ కుమార్ సెర్ఫ్ కార్యక్రమాల పై సెర్ఫ్ సీఈఓ డి.దివ్య తో కలిసి జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. *ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి పాల్గొన్నారు. రాష్ట్ర పంచాయతీ శాఖ కార్యదర్శి డీ.ఎన్. లోకేష్ కుమార్ మాట్లాడుతూ, యాసంగి మార్కెటింగ్ సీజన్ లో సెర్ఫ్ ద్వారా ఏర్పాటు చేయబోయే ఐకెపి కొనుగోలు కేంద్రాల సంఖ్య గణనీయంగా పెంచాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయించారని తెలిపారు. ప్రస్తుతం 33% ఉన్న ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఈ సీజన్ నుంచి 50 శాతానికి పెంచేలా ప్రతిపాదనలు తయారు చేయాలని అన్నారు. జిల్లాలలో ఇతర శాఖల ద్వారా ఏర్పాటు చేసే కొనుగోలు కేంద్రాలు చేయలేని పక్షంలో ఆ కేంద్రాలను ఐకెపి లకు బదిలీ చేయాలని, అదనపు వారి ధాన్యం దిగుబడి నేపథ్యంలో నూతన కేంద్రాల ఏర్పాటు సైతం స్వశక్తి మహిళా సంఘాలచే ప్రారంభించాలని కలెక్టర్ లకు తెలిపారు. ఐకెపి కొనుగోలు కేంద్రాలకు అవసరమైన తేమ శాతం యంత్రాలు, ప్యాడి క్లీనర్లు, వేయింగ్ యంత్రాలు, ఇతర సామాగ్రి అందించాలని అన్నారు. నూతనంగా ఏర్పాటు చేసే కొనుగోలు కేంద్రాల మహిళ సంఘాల సభ్యులకు అవసరమైన శిక్షణ అందించాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల ఏర్పాటు చేసినందుకు పౌరసరఫరాల శాఖ నుంచి రావాల్సిన కమిషన్ మహిళా సంఘాలకు అందడం లేదని దీని పై జిల్లా స్థాయిలో కలెక్టర్లు సమీక్ష నిర్వహించి పెండింగ్ కమిషన్ చెల్లింపులు పూర్తయ్యేలా చూడాలని, గన్ని బ్యాగులు రీకన్సిలేషన్ ప్రక్రియ చేపట్టాలని అన్నారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా ప్రతి మండలంలో గోదాముల నిర్మాణానికి సంకల్పించారని, ప్రస్తుతం ఏ మండలాల్లో గోడౌన్లు లేవు గుర్తించి అక్కడ మహిళా సంఘాల ద్వారా గోడౌన్ నిర్మించేందుకు గల అవకాశాలను పరిశీలించాలని కలెక్టర్ సూచించారు. స్వశక్తి మహిళా సంఘాలచే రైస్ మిల్లుల ఏర్పాటు ప్రణాళికలు తయారు చేయాలని అన్నారు. పౌర సరఫరాల శాఖ , సెర్ఫ్ సమన్వయంతో భారత ఆహార సంస్థకు బియ్యం సరఫరా చేసే దిశగా కార్యాచరణ తయారు చేసుకోవాలని అన్నారు. దివ్యాంగులకు యూ.డి.ఐ.డి కార్డుల జారీ ప్రక్రియ వేగవంతం చేయాలని అన్నారు. జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా రివ్యూ నిర్వహించి దివ్యాంగులకు నిర్ధారణ పరీక్షల నిర్వహణ కోసం స్లాట్ బుకింగ్ ప్రక్రియ ప్రారంభించాలని అన్నారు. నూతన దరఖాస్తులలో రీన్యూవల్స్ కు ప్రాధాన్యతగా షెడ్యూల్ చేయాలని అన్నారు. నిర్ధారణ క్యాంపు ల నిర్వహణ కోసం ఆసుపత్రిలో అవసరమైన సదుపాయాల కల్పనకు ప్రతిపాదనలు సమర్పించాలని కలెక్టర్ లకు సూచించారు. దివ్యాంగులకు ప్రభుత్వ కార్యాలయాల్లో అవసరమైన వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలని, అవసరమైన నిధులు విడుదల చేయడం జరుగుతుందని అన్నారు. కుటుంబంలో వృద్ధాప్య పింఛన్ పొందుతున్న వృద్ధులు ఎవరైనా మరణిస్తే, వారి జీవిత భాగస్వామికి అర్హత ఉంటే వెంటనే పెన్షన్ మంజూరు చేయాలని కలెక్టర్ లకు సూచించారు. డిఆర్డిఓ, ఎంపిడిఓ, పంచాయతీ కార్యదర్శి, మున్సిపల్ కమిషనర్లతో సమావేశం నిర్వహించి ఇటువంటి కేసుల సత్వర



పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు. 3 నెలలు ఫించన్ తీసుకొని లబ్ధిదారుల వలస వెళ్లినట్లు షిష్టం నమోదు చేస్తుందని అన్నారు. ప్రస్తుతం మన దగ్గర 2 లక్షల 55 వేల 262 లబ్దిదారుల వలస వెళ్లినట్లు ఉందని, ఈ వివరాలను అధికారులు రివ్యూ చేసుకొని పెన్షన్ తీసుకోక పోవడానికి గల కారణాలు తెలుసుకోవాలని, లబ్దిదారులు మరణిస్తే వివరాలను అప్ డేట్ చేయాలని అన్నారు. ప్రతి ప్రభుత్వ పాఠశాలను స్వశక్తి మహిళా సంఘాలతో ట్యాగింగ్ చేసి స్కూల్ యూనిఫాం కుట్టు ప్రక్రియ సకాలంలో జరిగేలా చూడాలని అన్నారు. స్కూల్ యూనిఫాం కుట్టు పనులకు సంబంధించి అవసరమైన కటింగ్ మిషన్, ఇతర పరికరాలు సిద్ధం చేసుకోవాలని, మహిళా సంఘాల ద్వారా కుట్టు పనులు వేగవంతం అయ్యేలా చూడాలని , జూన్ నెల వరకు ఈ పనులు పూర్తి కావాలని అన్నారు. స్కూల్ యూనిఫామ్ కుట్టు పనులకు సంబంధించి కూలీ క్రింద 50 రూపాయలు మాత్రమే వచ్చినట్లు మహిళా సంఘాల సభ్యులు చెబుతున్నారని, దీనిని క్షేత్రస్థాయిలో కలెక్టర్లు రివ్యూ చేసి పెండింగ్ చెల్లింపులకు సంబంధించిన బిల్లులు సమర్పించేలా చూడాలని, ప్రభుత్వానికి సమర్పించిన ప్రతి బిల్లు చెల్లింపు పూర్తవుతుందని అన్నారు. స్వశక్తి మహిళ సంఘాల ద్వారా సృష్టించబడిన స్విచ్చింగ్ సెంటర్ లు పూర్తి స్థాయిలో వినియోగించేలా ప్రణాళికలు తయారు చేయాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలు అంగన్వాడీ కేంద్రాలకు యూనిఫామ్ కుట్టిన తర్వాత ప్రైవేట్ గా కూడా కుట్టు పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. బ్లౌజ్, పెటికోట్ కుట్టడం వంటి ఆర్డర్ తీసుకోవాలని అన్నారు. మహిళా సంఘాల ద్వారా పెట్రోల్ బంకులను ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి నిర్ణయించారని, ముందుగా జిల్లా స్థాయిలో పెట్రోల్ బంకుల ఏర్పాటుకు అనువైన భూములు గుర్తించాలని అధికారులకు సూచించారు. అసెంబ్లీ నియోజకవర్గాలు, మండల కేంద్రాల స్థాయిలలో కూడా పెట్రోల్ బంకుల ఏర్పాటుకు కార్యాచరణ ఉంటుందని ఆయన అధికారులకు తెలిపారు. మహిళల చేపట్టే పెట్రోల్ బంక్ లలో ఎలక్ట్రిక్ వాహనాల చార్జింగ్ స్టేషన్, పిల్లలు ఆడుకునేందుకు ఆట స్థలం, క్యాంటీన్, చిన్న చిన్న హోటల్స్ ఏర్పాటు చేసేందుకు వీలుగా ఉండాలని అన్నారు. మహిళా శక్తి మాల్స్ ఏర్పాటు కూడా అవకాశాలు కల్పించాలని అన్నారు. గ్రామీణ సెల్ఫ్ ట్రైనింగ్ సెంటర్ ఏర్పాటు కు అనువైన స్థలాల ఎంపిక చేయాలని , అనువైన స్థలం ఎంపిక చేసిన వెంటనే ఎన్.ఆర్.ఐ.టి నుంచి 50 లక్షల రూపాయల గ్రాంట్ వస్తుందని అన్నారు. ఇందిరా మహిళా శక్తి బజార్ కింద షాప్స్ ఏర్పాటుకు ప్రతి జిల్లాకు లక్ష్యాలు నిర్దేశించడం జరిగిందని అన్నారు. ఇందిరా మహిళా శక్తి బజార్ లలో ప్రజలకు అవసరమైన సామాగ్రి అందుబాటులో ఉండాలని, బజార్ ఎల్లప్పుడూ ప్రజలతో కిటకిటలాడేలా ఏర్పాటు చేయాలని అన్నారు. జిల్లాలలో వివిధ సమయాలలో నిర్వహించిన తనిఖీలలో అవకతవకలు గమనించి లైసెన్స్ రద్దు చేసిన పెట్రోల్ బంక్ లను మహిళా సంఘాలకు కేటాయించాలని అన్నారు. మహిళా సంఘాల సభ్యులకు 10 లక్షల ప్రమాద బీమా, 2 లక్షల సాధారణ బీమా పథకం ప్రభుత్వం అమలు చేస్తుందని, మరణించిన మహిళా సంఘాల సభ్యుల సరైన డాక్యుమెంట్ లను పరిశీలించి సరైన లబ్ధిదారులకు ఈ సహాయం అందేలా చూడాలని అన్నారు. జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా రివ్యూ నిర్వహించి జిల్లాలో ఎంతమంది మహిళా సంఘాల సభ్యులు మరణించారు, వారిలో ఎంత మందికి ప్రమాద బీమా, సాధారణ భీమా అమలు అవుతుంది పరిశీలించి సంబంధిత లబ్ధిదారులకు సహాయం అందజేయాలని అన్నారు.

# ఎంపీ వద్దిరాజు రాజ్యసభలో ప్రసంగం




రైల్వేలో జర్నలిస్టుల రాయితీ పథకాన్ని పునరుద్ధరించాల్సిందిగా రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవి చంద్ర కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. జర్నలిస్టులలో చాలా వరకు తక్కువ, మధ్య తరగతి ఆదాయ వర్గాలకు చెందిన వారేనని,తమ విధి నిర్వహణలో భాగంగా ప్రతినిత్యం రైళ్లలో ప్రయాణాలు చేస్తుంటారన్నారు. ఎంపీ వద్దిరాజు రాజ్యసభలో గురువారం మాట్లాడుతూ, కోవిడ్ కారణంగా ఎత్తేసిన రాయితీ పథకాన్ని తిరిగి ప్రవేశపెడుతూ వారిపై ఆర్థిక భారం పడకుండా సాయం చేయాల్సిందిగా రైల్వే మంత్రిత్వ శాఖను కోరారు.రైలు ప్రయాణాల సందర్భంగా గతంలో మాదిరిగా 50% రాయితీని పునరుద్ధరించాల్సిందిగా పాత్రికేయులు,వారి సంఘాలు మూడేళ్లుగా కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తులు చేస్తుండడాన్ని ఈ సందర్భంగా ఎంపీ వద్దిరాజు గుర్తు చేశారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో నాలుగో స్థంభంగా సమాజానికి తమ విలువైన సేవలందిస్తున్న జర్నలిస్టులకు రైల్వే టిక్కెట్లలో 50% రాయితీ కల్పించడమనేది సమంజసం,సముచితమని ఎంపీ రవిచంద్ర చెప్పారు. అలాగే, రాజ్యసభలో మాట్లాడిన తర్వాత ఎంపీ వద్దిరాజు రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ ను పార్లమెంటులోని ఆయన ఛాంబర్ లో కలిసి ఈ మేరకు వినతిపత్రం అందజేయగా,ఆయన వెంటనే సానుకూలంగా స్పందిస్తూ అధికారులకు తగు ఆదేశాలిచ్చారు.

# జిల్లాలో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని పక్కాగా అమలు: కలెక్టర్

- **ఎస్సీ, ఎస్టీ, చట్టాల గురించి అవగాహన గురించి సివిల్ రైట్స్ డే అమలు**
- **క్షేత్రస్థాయిలో బాధితులకు సత్వరన్యాయం జరిగే విధంగా చర్యలు**
- **ఎస్సీ, ఎస్టీ జిల్లా స్థాయి విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సమావేశం కలెక్టరేట్ లో నిర్వహణ**
- **మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**



మెదక్ మార్చి27(సమయం న్యూస్): ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో బాధితులకు న్యాయం అందించే విధంగా చర్యలు చేపడుతున్నట్లు . జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ స్పష్టం చేశారు. షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో జిల్లాస్థాయి విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సమావేశం గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగింది. కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి, అదనపు కలెక్టర్ నగేష్, ఆర్డీవోలు మెదక్ రమాదేవి, నర్సాపూర్ మహిపాల్ రెడ్డి, తూప్రాన్ జై చంద్రారెడ్డి, షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి శశికళ, గిరిజన సంక్షేమ అధికారి నీలిమ, డీఎస్పీ మెదక్ ప్రసన్నకుమార్, సంబంధిత విజిలెన్స్ కమిటీ సభ్యులతో అట్రాసిటీ కేసుల నమోదు, పురోగతి, బాధితులకు చెల్లించాల్సిన పరిహారం, తదితర అంశాలపై కమిటీ సభ్యులతో కలెక్టర్ చర్చించారు. నమోదైన అట్రాసిటీ కేసులు, పరిష్కరించిన కేసులు, బాధితులకు అందిన పరిహారం వివరాలను కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సివిల్ రైట్స్ డే అమలు చేస్తున్నామని క్షేత్రస్థాయిలో కేసు పూర్వపరాలు పరిశీలించి బాధితులకు త్వరితగతిన న్యాయం జరిగేలా అధికారులు చర్యలు తీసుకుంటున్నారని వివరించారు.. ఎస్సీ ఎస్టీ చట్టాల గురించి అవగాహన సదస్సులు ఏర్పాటు చేయాలని బాధితులకు పరిహారం అందించే విషయంలో నిబంధనల మేరకు చర్యలు తీసుకుంటామన్నారు. సబ్ డివిజన్ స్థాయిలో విజిలెన్స్ మానిటరింగ్ సమావేశాలు జరగాలని తెలిపారు. జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, అట్రాసిటీ కేసుల విషయంలో శరవేగంగా చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు.



# పడాల భవాని ని ఆశీర్వదించిన శాసనసభ్యులు నిమ్మక జయక్రిష్ణ

**పాలకొండ మండలం: తుమరాడ గ్రామం, సమయం న్యూస్ :** తుమరాడ గ్రామానికి చెందిన పడాల మధు మరియు లక్ష్మీ దంపతుల ఏకైక కుమార్తె భవాని రజస్వల ఆహ్వానంకు హాజరై భవాని ని ఆశీర్వదించి అనంతరం విందు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గౌరు నాయుడు గారు మరియు జాడ శ్రీధర్ గారు పాల్గున్నారు.

# సీఎం సహాయనిధి పేదలకు అభయహస్తం

**: ఎమ్మెల్యే నిమ్మక**



పాలకొండ నియోజకవర్గం వీరఘట్టం మండలం U.వెంకంపేట గ్రామానికి చెందిన లబ్ధిదారునికి వైద్య ఖర్చుల సహాయార్థం ముఖ్యమంత్రి గౌరవనీయులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి సంక్షేమ నిది సీఎం రిలీఫ్ ఫండ్ నుండి వచ్చిన CMRF చెక్కును పాలకొండ మండలంలో గల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారునకు పాలకొండ నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ నిమ్మక జయక్రిష్ణ గారు అందజేశారు. పాలకొండ నియోజకవర్గంలో గల వీరఘట్టం మండలం U.వెంకంపేట గ్రామానికి చెందిన శ్రీమతి వారాడ ఇందిరమ్మ గారికి 88,652/ రూపాయల విలువ గల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా పాలకొండ నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ నిమ్మక జయక్రిష్ణ గారు మాట్లాడుతూ గత 5 ఏళ్లలో వైసీపీ ప్రభుత్వం ఆరోగ్యశ్రీ వ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేసింది, సకాలంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులు, ఎల్వోసీలు అందించకుండా...పేదల ప్రాణాలతో చెలగాటం ఆడింది. కానీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఓవైపు ప్రభుత్వ వైద్య వ్యవస్థను బలోపేతం చేస్తూనే, వివిధ అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న పేద కుటుంబాలకు వైద్యఖర్చులు భారం కాకుండా సకాలంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులు, ఎల్వోసీలు అందజేస్తూ వారి ఆరోగ్యానికి బాసటగా నిలుస్తోంది. ఇది పేదల ప్రభుత్వం..వారి ఆరోగ్యాలకు భరోసానిచ్చే మనసున్న ప్రభుత్వం అని పాలకొండ నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ నిమ్మక జయక్రిష్ణ గారు అన్నారు. ఈ కార్యక్రమంలో పాలకొండ నియోజకవర్గ కూటమి నాయకులు పాల్గున్నారు.



- బడంగిపేట మున్సిపాలిటీ అల్మాస్గూడ విలేజీలోని బోయపల్లి ఎంక్లేవ్ కాలనీలో రహదారులకు అడ్డంగా నిర్మించిన ప్రహరీలను గురువారం తొలగించిన హైడ్రా.
- లేఅవుట్ లోని దాదాపు సగం ప్లాట్లను కలుపుతూ నిర్మించిన ప్రహారీతో యితర ప్లాట్ల యజమానులకు మూసుకుపోయిన రహదారులు.
- లేఅవుట్ ప్రకారం 240 గజాల మేర వుండాల్సిన పార్కును కబ్జాల నుంచి విడిపించిన హైడ్రా.
- హర్షం వ్యక్తం చేసిన ఎన్క్లేవ్ ప్లాట్స్ యజమానులు.
- 1982 గ్రామపంచాయతీ లెఔట్ వేయగా 3 రహదారుల్లో ఆటంకాలను లేఅవుట్ యజమానులు సృష్టించారు.
- మూడు చోట్ల రహదారుల అడ్డుగా కట్టిన ప్రహరీ లను హైడ్రా తొలగించింది

# ప్రభుత్వ భూముల పరిరక్షణకు కదిలిన హైడ్రా యంత్రాంగం

- ప్రభుత్వ భూముల కబ్జా జరుగుతున్నట్టు వస్తున్న ఫిర్యాదులపై హైడ్రా కమిషనర్ శ్రీ ఏవీ రంగనాథ్ గారు క్షేత్ర స్థాయి పరిశీలన గురువారం చేపట్టారు.
- మాధాపూర్లోని గుట్టల బేగంపేట, ఫిలింనగర్ బస్తీ విష్పర్ వ్యాలీ చేరువగా వున్న చెరువు, శంషాబాద్ మండలంలోని తొండపల్లి గ్రామం, కుత్బుల్లాపూర్ మండలం గాజులరమరం గ్రామం లో ప్రభుత్వ భూములను కమిషనర్ పరిశీలించారు.
- ప్రభుత్వ భూముల పరిరక్షణకు హైడ్రా చర్యలు తీసుకుంటుందని కమిషనర్ చెప్పారు.



- రహదారులకు ఆటంకం లేకుండా చుట్టూ ఫెన్సింగ్ వేయడం, ప్రహరీలు నిర్మించి కాపాడుతామన్నారు .
- ప్రభుత్వ భూముల కు సంబంధించి త్వరితగతిన సర్వే చేయించి హద్దులు నిర్ణయించాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు.
- భూమి తనది అని పేర్కొంటే సంబంధిత పేపర్లు చూపించాలని సూచించారు.
- రెవెన్యూ అధికారులతో కలసి. సర్వే చేసి భూముల వివరాలను తెలుసుకోవడమే కాకుండా ఎవరైనా ఆక్రమణలో వుంటే వాళ్ళను ఖాళీ చేయించాలన్నారు.

# సమ్మెకు సిద్ధం..

**సమయం న్యూస్ :** ఆర్టీసీ కార్మికుల డ్యూటీ అవర్స్ తర్వాత మియాపూర్ లోని BBU లో TGSRTC JAC రాష్ట్ర కమిటీ నాయకులు సమావేశం నిర్వహించారు. పెద్ద సంఖ్యలో ఉద్యోగులు గేటు దగ్గరనే సమావేశం అయ్యారు. జే ఏ సీ వైస్ చైర్మన్ M. థామస్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా TGSRTC ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యల గురించి ఉద్యోగులందరికీ స్ఫూర్తిదాయకమైన ప్రసంగం చేశారు. కార్పొరేట్ కంపెనీలకు ఎలక్ట్రిక్ బస్సులు కేటాయించడం ద్వారా, హైర్ ప్రాతిపదికన, మానవశక్తి కొరత, BBUలోని శ్రామికులతో సహా అన్ని వర్గాలకు ఆలస్యమైన ప్రమోషన్‌లు మరియు రిక్రిట్ మెంట్ ద్వారా ఖాళీలను భర్తీ చేయడం ద్వారా PRC, DA బకాయిలు, కొనసాగుతున్న ప్రైవేటీకరణకు సంబంధించిన సమస్యలను కూడా ప్రస్తావించారు.ఎలక్ట్రిక్ బస్సులు కార్పొరేట్ కంపెనీలకు కేటాయించబడుతున్న విషయాన్ని పునరుద్ఘాటించారు. సబ్సిడరీ ప్రాతిపదికన అన్ని ఎలక్ట్రిక్ బస్సులు TGSRTCకి కేటాయించాలని, వాటి నిర్వహణ కార్పొరేషన్ ద్వారానే జరగాలని ఆయన పట్టుబట్టారు. TGSRTC ని ప్రభుత్వంలో విలీనం చేయడం ద్వారా కార్పొరేషన్ యొక్క ఉనికి మరియు శ్రేయస్సు పరిరక్షించబడుతుంది అని అన్నారు. న్నారు ఈ సమావేశంలో రాష్ట్ర JAC వైస్ చైర్మన్ M. థామస్ రెడ్డి, రాష్ట్ర JAC వైస్ చైర్మన్, శ్రీ అప్పారావు, EU JAC ప్రచార మరియు మీడియా కార్యదర్శ, సుద్దాల సురేష్, G.S., BMU మరియు JAC కోకన్వీనర్, బాలరెడ్డి, బి. నాగేశ్వర్, జి. శంకర్, ఎం. వెంకట్ రెడ్డి పాల్గొన్నారు










## ఓలా, ఉబర్‌కు పోటీగా
# త్వరలో సహకార్ ట్యాక్సీ



ఓలా, ఉబర్‌కు పోటీగా మరో కొత్త యాప్ అందుబాటులోకి రానుంది. అలాగని ఏ ప్రైవేటు సంస్థో కాదు.. కేంద్ర ప్రభుత్వమే స్వయంగా దీన్ని తీసుకురానుంది. 'సహకార్ ట్యాక్సీ' పేరిట దీన్ని తీసుకురానున్నట్లు కేంద్ర సహకార మంత్రి అమిత్‌షా ప్రకటించారు. సహకార సంఘాల మాదిరిగా ఇది పనిచేస్తుంది. దీంతో ఇందులో నమోదు చేసుకున్న డ్రైవర్లకు మేలు చేకూరుతుంది. త్వరలో ఓలా, ఉబర్, ర్యాపిడో వంటి ప్రైవేటు సం స్థలకు ప్రభుత్వం నుంచే పోటీ ఎదురు కానుందన్నమాట. టూవీలర్, ఆటోలు, ఫోర్ వీలర్లు సహకార్ ట్యాక్సీలో భాగంగా సేవలందిస్తాయని అమిత్ షా చెప్పారు. ఇందులోని లాభాలన్నీ ఏ ఒక్క కంపెనీకో పరిమితం కాకుండా.. డ్రైవర్లకు లబ్ధి చేకూరుతుందని వివరించారు. రానున్న కొన్ని నెలల్లో సహకార్ ట్యాక్సీని తీసుకురానున్నట్లు చెప్పారు. ఇప్పటికే పశ్చిమ బెంగాల్‌లో యాత్రి సాథీ పేరిట మమతా బెనర్జీ ప్రభుత్వం అందిస్తోంది. తొలుత కోల్‌కతాలో అందుబాటులోకి తెచ్చారు. తర్వాత సిలిగుడి, అసన్‌సోల్, దుర్గాపూర్‌కు సేవలు విస్తరించారు. కర్ణాటకలో ఆటో, క్యాబ్ యూనియన్లు కలిసి నమ్మ యాత్రి పేరిట ఓ యాప్‌ను తీసుకొచ్చాయి. ఇందులోని లాభాలు డ్రైవర్లకే చెందుతాయి. సహకార్ ట్యాక్స్ కూడా ఇలానే పనిచేయనుంది.

## హురున్ కుబేరుల జాబితా టాప్-10లో
# ముఖేశ్‌కు దక్కని స్థానం

హురున్ గ్లోబల్ రిచ్ లిస్ట్ 2025 టాప్ 10లో ముఖేశ్ అంబానీ స్థానం కోల్పోయారు. గత ఏడాదిలో అప్పులు పెరగడంతో ఆయన సంపద రూ.లక్ష కోట్లు క్షీణించినట్లు దీనిలో పేర్కొన్నారు. నష్టాలు ఉన్నా.. ఆసియాలో అత్యంత సంపన్నుడి హోదాను మాత్రం ఆయన నిలబెట్టుకొన్నారు. ప్రపంచ జాబితాలో టెస్లా సీఈవో ఎలాన్ మస్క్ సంపద 82శాతం పెరిగి 420 బిలియన్ డాలర్లకు చేరింది. దీంతో ఆయన అగ్రస్థానంలో ఉన్నారు. 266 బిలియన్ డాలర్లతో అమెజాన్ అధిపతి జెఫ్‌బెజోస్ రెండో స్థానంలో, 242 బిలియన్ డాలర్లతో మెటా సీఈవో జుకర్‌బర్గ్ మూడో స్థానంలో ఉన్నారు. ఆ తర్వాత ఒరాకిల్ సీఈవో లారీ ఎల్లిసన్, ఇన్వెస్టర్ వారెన్ బఫెట్, గూగుల్ సహ వ్యవస్థాపకుడు లారీ పేజ్ ఉన్నారు. ఈ జాబితాలో హెచ్‌సీఎల్ అధినేత శివ్‌నాడార్ కుమార్తె రోష్నీ రూ.3.5 లక్షల కోట్ల సంపదతో.. ప్రపంచ సంపన్న మహిళల టాప్‌టెన్‌లోకి ప్రవేశించారు. తండ్రి నుంచి హెచ్‌సీఎల్‌లో 47శాతం వాటా దక్కడంతో



ఆమె ఈ జాబితాలో ఐదో స్థానంలో ఉన్నారు.

*** భారత జాబితాలో రిలయన్స్ అధినేతే టాప్..**

ఇక భారత్ జాబితాలో మాత్రం ముఖేశ్ అంబానీ కుటుంబం తొలి స్థానంలోనే కొనసాగుతోంది. వారి సంపద 13 శాతం తగ్గినా.. రూ.8.6 లక్షల కోట్లుగా ఉంది. ఆ తర్వాత స్థానాల్లో గౌతమ్ అదానీ కుటుంబం (రూ.8.4లక్షల కోట్లు), రోష్నినాడార్ కుటుంబం (రూ.3.5లక్షల కోట్లు), దిలీప్ సంఘ్వీ కుటుంబం (రూ.2.5లక్షల కోట్లు), అజీమ్ ప్రేమ్‌జీ కుటుంబం (రూ.2.2 లక్షల కోట్లు), కుమార మంగళం బిర్లా కుటుంబం (రూ.2.0లక్షల కోట్లు), సైరస్ పూనావాలా కుటుంబం (రూ.2.0లక్షల కోట్లు), నీరజ్ బజాజ్ ఫ్యామిలీ (రూ.1.6 లక్షల కోట్లు), రవి జైపురియా కుటుంబం (రూ.1.4 లక్షల కోట్లు), రాధా కిషన్ దమానీ కుటుంబం (రూ.1.4లక్షల కోట్లు)తో టాప్ టెన్‌లో ఉన్నాయి.

**భారత్‌లో పెరిగిన కుబేరులు..**

గతేడాదితో పోలిస్తే బిలియనీర్ల సంఖ్య మరో 45కు పెరిగి 284కు చేరింది. గతంలో ఈ జాబితాలో ఉన్న 27 మంది సంపద కోల్పోయినా.. కుబేరుల సంఖ్య మొత్తంగా పెరగడం విశేషం. వీరి చేతిలో ఉన్న సంపద విలువ రూ.98 లక్షల కోట్లు. 90 మంది బిలియనీర్లతో ముంబయి భారత్‌లో అగ్రస్థానంలో కొనసాగుతున్నా.. 'బిలియనీర్స్ క్యాపిటల్ ఆఫ్ ఆసియా' టైటిల్ మాత్రం కోల్పోయింది. చైనాలో షాంఘై నగరం దీనిని దక్కించుకొంది.

## ఆరోగ్య బీమా రంగంలోకి ఎల్ఐసీ..
# మణిపాల్ సిగ్నాలో వాటా కొనుగోలు!


ప్రభుత్వ రంగానికి చెందిన జీవిత బీమా సంస్థ ఎల్ఐసీ ఆరోగ్య బీమా రంగంలోకి త్వరలో అడుగుపెట్టనుంది. మణిపాల్‌సిగ్నా హెల్త్ ఇన్సూరెన్స్ లో మైనారిటీ వాటాను కొనుగోలు చేయడానికి సిద్ధమైందని సమాచారం. సంబంధిత వర్గాలు ఈవిషయాన్ని పేర్కొన్నాయంటూ 'ఎకనామిక్ టైమ్స్' తన కథనంలో తెలిపింది. వేగంగా అభివృద్ధి చెందుతున్న దేశీయ ఆరోగ్యబీమా మార్కెట్‌లో రంగ ప్రవేశం చేయాలని ఎల్ఐసీ చాలాకాలంగా ఎదురుచూస్తోంది. దీనికోసం చర్చలు ప్రారంభించినట్లు కంపెనీ సీఈఓ సిద్ధార్థ మొహంతి తాజాగా వెల్లడించారు. పూర్తి సమాచారాన్ని ఆయన వెల్లడించలేదు. అయితే మణిపాల్‌సిగ్నాలో 40-49 శాతం వాటాను కొనుగోలు చేయనుందని సంబం




ధిత అధికారులు పేర్కొన్నారు. దీని విలువ రూ.3,500-3,750 కోట్లుగా ఉంటుందని అంచనా. మణిపాల్ ఎడ్యుకేషన్ అండ్ మెడికల్ గ్రూప్, సిగ్నా కార్పొరేషన్ రెండూ కలిసి మణిపాల్‌సిగ్నా హెల్త్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్‌గా సేవలు అందిస్తున్నాయి. ఈ కంపెనీలో ఎల్ఐసీ వాటా కొనుగోలుతో మూడు సంస్థలు భాగస్వామ్యం కాను న్నాయి. మణిపాల్ సిగ్నాలో మైనారిటీ వాటా కొనుగోలుకు బీమా సంస్థ ఇప్పటికే సూత్రప్రాయంగా బోర్డు ఆమోదం పొం దిందని ఓ అధికారి తెలిపారు. వాటా విక్రయానికి సంబంధించి కచ్చితమైన సమాచారాన్ని ఆయన వెల్లడించలేదు. ఈ డీల్ తుది ఆమోద ప్రక్రియ త్వరలోనే పూర్తి కానుందన్నారు.

# టెలిగ్రామ్‌లో ఇక గ్రోక్ ఏఐ..
## వీరికి మాత్రమే!

బిలియనీర్ ఎలాన్ మస్క్ నేతృత్వంలోని కృత్రిమ మేధ (AI) అంకుర సంస్థ 'ఎక్స్‌ఏఐ (xAI)'.. 'గ్రోక్' (Grok) పేరిట చాట్‌బాట్ సేవల్ని తీసుకొచ్చి యూజర్లను ఆశ్చర్యపర్చింది. ఇప్పటివరకు కేవలం ఎక్స్ యూజర్లకు మాత్రమే పరిమితమైన ఈ సేవల్ని టెలిగ్రామ్ (Telegram) లో అందుబాటులోకి తెచ్చింది. ఎక్కువమంది యూజర్లకు ఈ సర్వీసుల్ని అందించాలనే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకుంది. కృత్రిమ మేధ (AI) ఆధారిత చాట్‌బాట్‌ల సేవలు అందిస్తున్న సంస్థల మధ్య గట్టి పోటీ నెలకొంది. దీంతో యూజర్లను పెంచుకొనేందుకు ఆయా సంస్థలు కొత్త మోడళ్లను, అద్భుతమైన ఫీచర్లను పరిచయం చేస్తున్నాయి. ఇలా ఏఐ ప్రపంచంలో పోటీని ఎదుర్కొనే వ్యూహంలో భాగంగా గ్రోక్ ఏఐ టెలిగ్రామ్‌తో చేతులు కలిపింది. ఇప్పటికే టెలిగ్రామ్‌లో ఈ సేవలు అందుబాటులోకి వచ్చాయని గ్రోక్ తన 'ఎక్స్' హ్యాండిల్‌లో తెలిపింది. అయితే, ప్రీమియం యూజర్లకు మాత్రమే ఈ సేవలు అందుబాటులో ఉంటాయి.



టెలిగ్రామ్‌లో సెర్చ్ బార్‌లో "GrokAI" అని టైప్ చేసి ఈ సర్వీసుల్ని వినియోగించుకోవచ్చు. మరోవైపు టెలిగ్రామ్ 2024 ఆగస్టు నుంచి చట్టపరమైన సమస్యల్ని ఎదుర్కొంటోంది. టెలిగ్రామ్ ద్వారా హవాలా మోసం, మాదక ద్రవ్యాల అక్రమ రవాణా, పిల్లలపై లైంగిక దాడికి సంబంధించిన సమాచారం షేర్ చేయడం వంటి ఆరోపణల కారణంగా 'టెలిగ్రామ్' వ్యవస్థాపకుడు, సీఈవో పావెల్ దురోవ్ అరెస్ట్ అయ్యారు. అప్పటినుంచి కంపెనీ సవాళ్లు ఎదుర్కొంటోంది. ఇతర ప్లాట్‌ఫామ్‌లు ఏఐని అందిపుచ్చుకొని రాణిస్తున్నప్పటికీ.. ఆ విభాగంలో అడుగుపెట్టకుండా యూజర్లను కోల్పోతోంది. ఇప్పుడు తాజాగా గ్రోక్ ఏఐ ఈ సదుపాయాన్ని ప్రవేశపెట్టి వినియోగదారుల్ని ఆకట్టుకొనే ప్రయత్నం చేస్తున్నట్లు తెలుస్తోంది.





# టెక్నాలజీ

## మూడో కంటికి చిక్కని 'సిగ్నల్'..
## ఈ యాప్ గురించి తెలుసా?




వాట్సాప్ మాదిరి గానే.. అమెరికాలో 'సిగ్నల్' అనే మెసేజింగ్ యాప్‌ను చాటింగ్ చేయడానికి ఉపయోగిస్తారు. తాజాగా ఈ యాప్ నుంచే యెమెన్ వైమానిక దాడులకు సంబంధించిన ప్రణాళికలు బయటకు పొక్కాయి. ఈ నేపథ్యంలో ఈ యాప్ కోసం ఆరా తీసేవాళ్లు పెరిగిపోయారు. ఇంతకీ ఈ యాప్ ఏమిటి?, దీనిని ఎవరు ప్రారంభించారు?.. అమెరికా అధ్యక్ష భవనం సిబ్బంది ఈ యాప్‌ను వినియోగించడానికి ఏమైనా ప్రత్యేకత ఉందా?.. వివరాల్లోకి వెళ్తే..

సిగ్నల్ అనేది మెసేజింగ్ యాప్. దీనిని 'మోక్సీ మార్లిన్‌స్పైక్' (Moxie Marlin spike) రూపొందించారు. సిగ్నల్ యాప్ ద్వారా టెక్స్ మెసేజస్, ఫోటోలు, రికార్డ్స్ వంటివి షేర్ చేసుకోవచ్చు. వాట్సాప్ తరహాలోనే మెసేజ్ పంపిన వారు, రిసీవ్ సీగేసుకున్న వారు మాత్రమే సందేశాలను చూడగలరు. ఒక నిర్ణీత సమయం తరువాత సమాచారం కనిపించకుండా చేసే ఆప్షన్ కూడా ఇందులో ఉంది.




మూడో మనిషి చూడటానికి అవకాశం లేదు. అయితే.. సిగ్నల్‌కు వాట్సాప్ కంటే అత్యంత సురక్షితమైనదనే ప్రచారం ఉంది. సురక్షితమైన యాప్ కావడంవల్లే అమెరికాలోని ఫెడరల్ అధికారులు, వైట్‌హౌజ్ సిబ్బంది దీనిని ఉపయోగిస్తుంటారు. సిగ్నల్ మెసేజింగ్ యాప్‌ను ప్రపంచవ్యాప్తంగా.. ఏడు కోట్లమంది ఉపయోగిస్తున్నట్లు (ఇప్పటిదాకా డౌన్‌లోడ్లు) గణాంకాలు చెబుతున్నాయి. దీనిని ఎక్కువ మంది ఉపయోగించడానికి ప్రధాన కారణం.. ఇది సాధారణ వాట్సాప్, మెటా మెసెంజర్ కంటే కూడా సురక్షితమైనది కావడమనే ముద్రపడిపోవడం.

**లీక్ ఇలా..**

యెమెన్‌లోని హౌతీ తిరుగుబాటుదారులపై.. దాడికి సంబంధించిన వ్యూహాలను రహస్యంగా 'సిగ్నల్' యాప్ గ్రూప్‌చాట్‌లో చర్చిస్తూ 'జెఫ్రీ గోల్డ్‌బర్గ్' అనే సీనియర్ పాత్రికేయుడిని ఆ గ్రూప్‌లో చేర్చుకున్నారు. ఆ తరువాత కీలక సమాచారం లీక్ అయ్యి రచ్చ రాజేసింది.

# ఫిలిగ్రీకి ఫిదా!

**ఆధునిక కాలంలోనూ సంప్రదాయ ఆభరణాలు అత్యంత ఆదరణ పొందుతున్నాయి. తళుకుబెళుకుల మెరుపులకంటే సంస్కృతి, సంప్రదాయాలకు అనుగుణంగా తయారైన పురాతన ఆభరణాలపైనే మక్కువ చూపుతున్నారు నేటి మగువలు. అలా ఈతరం మహిళలను మెప్పిస్తున్న ప్రాచీన నగల్లో ఒకటి ఫిలిగ్రీ జువెలరీ. తాతమ్మల నాటి ఆభరణాల్లో ఒకటైన ఫిలిగ్రీ నగల విశేషాలేంటో తెలుసుకుందాం..**











ఫిలిగ్రీ పురాతనమైన ఆభరణాల తయారీ పద్ధతి. ఇందులో చాలా సన్నని, మెలితిప్పిన బంగారం, వెండి తీగలను ఉపయోగించి సున్నితమైన లేస్ లాంటి నమూనాలను రూపొందిస్తారు. ఈ అధునాతన కళారూపాలను తయారు చేసేందుకు అసాధారణ నైపుణ్యం, కచ్చితత్వం, సహనం అవసరం. 5000 సంవత్సరాల క్రితం మెసపటోమియాలో ఈ ఫిలిగ్రీ కళ పుట్టింది. ఈజిప్టు, గ్రీస్, భారత్, ఐరోపా దేశాలు సహా అనేక నాగరికతల్లో వ్యాపించింది. మనదేశంలో తెలంగాణ, రాజస్థాన్, గుజరాత్, పశ్చిమ బెంగాల్ వంటి రాష్ట్రాలలో ఈ కళ విస్తృతంగా ఉంది. తెలంగాణలోని ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఫిలిగ్రీ కళకు ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధిగాంచింది.

**రేఖా గణితం...**

ఈ నగల తయారీకి స్వచ్ఛమైన బంగారం లేదా స్టెర్లింగ్ సిల్వర్‌లను ఉపయోగిస్తారు. నమూనాల తయారీకి అనువైన మెత్తదనం, మన్నిక ఆధారంగా ఈ లోహాలను ఎంచుకుంటారు. లోహాన్ని చాలా సన్నని, ఏకరీతి దారాలుగా తీసి గుండ్రని, సంక్లిష్టమైన డిజైన్లుగా మలుస్తారు. ఈ నగల తయారీకి ప్రత్యేక పరికరాలు, వారసత్వ హస్తకళ అవసరం. సంక్లిష్ట రేఖాగణిత, పుష్ప నమూనాలను సృష్టించి అందమైన ఆభరణాలుగా మలుస్తారు. ఎనామిల్‌ను జతచేసి ఆభరణాలు అనేక రంగుల్లో మెరిసిపోయేలా సొబగులు అద్దుతారు. హస్తకళలను ఇష్టపడేవారికి ఇవి మంచి ఎంపిక. అందమైన అల్లికతో కూడిన కంఠాభరణాలు, హారాలు, చెవి కమ్మలు, గాజులు, చోకర్లు, బ్రేస్లెట్లు.. ఇలా అన్ని రకాల నగలు అందుబాటులో ఉన్నాయి.

ఫిలిగ్రీ నగల తయారీకి ఉపయోగించిన లోహం, సంక్లిష్టత ఆధారంగా రూ.5,000 నుంచి లక్షల రూపాయల ఖరీదు చేసే వాటి వరకు రకరకాల డిజైన్లు అందుబాటులో ఉన్నాయి. మనిషి సృజనాత్మకతకు, సహనానికి, సునిశితంగా రూపొందించే ఫిలిగ్రీ ఆభరణాలు నిదర్శనంగా నిలుస్తాయి. సంప్రదాయ కళాత్మకతను సమకాలీన సౌందర్య సున్నితత్వంతో కలబోసి తయారుచేసిన అనేకరకాల ఆధునిక డిజైన్లు ఇప్పుడు అందుబాటులో ఉన్నాయి. ఇంకెందుకు ఆలస్యం.. మీరూ ఓసారి ట్రై చేసేయండి!



# బాడుగ పాత్ర

**ఓ గ్రామంలోని గుట్ట మీద ఈశ్వరాలయం ఉంది. చుట్టుపక్కల ఉన్న గ్రామస్థులు ప్రతి పౌర్ణిమ రోజున అక్కడ చేరి పూజలు చేస్తారు. ఆలయ నిర్వాహకులు అతిథి ఉపన్యాసకులను పిలిపించి ఆధ్యాత్మిక ప్రవచనాలు చెప్పిస్తూ ఉంటారు. వచ్చిన భక్తులు రాత్రంతా మేలుకుని భక్తి వాతావరణంలో కాలం గడుపుతుంటారు. భక్తులందరికీ స్థానికులు భోజన సదుపాయం కూడా ఏర్పాటుచేస్తారు.**

ఓ పౌర్ణమి రోజు యథావిధిగా కార్యక్రమాలు జరుగుతున్నాయి. భోజన సమయం కావడంతో అందరికీ భోజనం వడ్డిస్తూ ఉన్నారు. ప్రవచనకర్త అందరినీ పలకరిస్తూ అటూ ఇటూ తిరుగుతూ ఉన్నాడు. చాలామంది తమకున్న ధర్మసందేహాలను ఆయన్ని అడిగి నివృత్తి చేసుకుంటున్నారు. అయితే వంట పనికి వచ్చిన ఒక మహిళ ఓ మూలగా కూర్చుని కన్నీళ్లు పెట్టుకోవడం గమనించాడు ప్రవచనకర్త. ఆమె దగ్గరికి వెళ్లి 'ఎందుకు ఏడుస్తున్నావ'ని అడిగాడు. 'మా ఊరి మనిషి చనిపోయాడని తెలిసింది. అందుకని ఏడుస్తున్నాను' అని బాధగా బదులిచ్చిందామె. వెంటనే ప్రవచనకర్త ఆమెను 'ఇక్కడ వంట చేయడానికి పాత్రలు ఎక్కడివి?' అని అడిగాడు. 'ఇంతమందికి వంట చేయాలంటే పెద్ద పాత్రలు కావాలి కదా, మన ఇండ్లలో ఉండేవి సరిపోవు, అందుకని అంగడి నుంచి బాడుగకు తెచ్చాం' అని సమాధానమిచ్చింది. 'వీటితో పని అయిపోయాక ఈ పాత్రలను ఏం చేస్తారు?' అని మళ్లీ ప్రశ్నించాడు. 'శుభ్రం చేసి అంగడి వారికి తిరిగి ఇచ్చేస్తాం' అని జవాబిచ్చింది. అప్పుడు ప్రవచనకర్త 'వంట పాత్రల్ని బాడుగకు తీసుకువచ్చాం. వంటకి వాడుకున్నాం. వంట పని పూర్తి అయ్యాక తిరిగి వారికే ఇచ్చేస్తాం. మన శరీరం కూడా అంతే... మన శరీరాన్ని ఆశ్రయించిన ఆత్మ తన పని పూర్తి అయ్యాక చెప్పా పెట్టకుండా వెళ్లిపోతుంది. ఉండమన్నా ఉండదు. ఇది సహజమైన విషయం. రాజైనా, కూలీ అయినా అందరం పోయేవాళ్లే. కాకుంటే ముందూ, వెనుకా... అంతే! నదులు సముద్రంలో కలవడం సహజమే కదా. దానికి బాధపడటం ఎందుకు?' అని ధైర్యం చెప్పాడు. కళ్లు తుడుచుకుని ఆమె అక్కడినుంచి కదిలింది.



# వేరుశనగ గింజ

ఒక రైతు తన పదహారేండ్ల కొడుకును తీసుకుని గుడికి వెళ్లాడు. అక్కడ ఓ పండితుడు భగవద్గీత శ్లోకాలు చదివి వాటికి అర్థం చెబుతూ ఉన్నాడు. ఊరి జనమంతా అక్కడ పోగై ఉన్నారు. మంచి మాటలు నాలుగు చెవిలో వేసుకుందామని రైతు, తన కొడుకుతోపాటు అక్కడే కూర్చున్నాడు. కార్యక్రమం పూర్తయ్యాక ఇద్దరూ గుడిలోని దేవుడికి నమస్కరించి, ప్రసాదం తీసుకుని పొలాల మీదుగా ఇంటికి బయలుదేరారు. దారిలో కొడుకు 'ప్రేమించడం ఎందుకు మంచిది? కోపం ఎందుకు చెడ్డది?' అని ప్రశ్నించాడు. చిన్నగా నవ్విన తండ్రి అక్కడ ఉన్న వేరుశనగ తోటల్ని చూపాడు. 'ఒక్క వేరుశనగ గింజను మన భూమిలో నాటి నీళ్లు పోస్తే ఏమవుతుంది?' అని కొడుకును అడిగాడు. 'అది కూడా తెలియకుండా వ్యవసాయం చేస్తున్నానా! వేరుశనగ గింజ కొన్నాళ్లకు మొలకెత్తి మరో ఇరవై కాయలను మనకు అందిస్తుంది. అందులో ఒక్కో కాయకు రెండు నుంచి మూడు గింజలు వస్తాయి. అంటే ఓ గింజ, అరవై గింజలకు పైగా అవుతుంది' అని బదులిచ్చాడు. వెంటనే తండ్రి 'వేరుశనగ గింజను నాటి నీళ్లు పోయడం అనేది మనం ఇతరులను ప్రేమించడం లాంటిది. ప్రేమ అనే విత్తనాన్ని మన మనసులో నాటి దాన్ని ప్రోత్సహిస్తే అది వందలాది మధురమైన ఫలాలను ఇస్తుంది. అదే వేరుశనగ కాయను వేడి చేసి భూమిలో నాటి చూడు. ఎన్ని నీళ్లు పోసినా ఆ గింజ మొలకెత్తదు.

వేడి చేసేటప్పుడు గింజకు మరింత సెగ తగిలితే ఆ గింజ మాడి మసై పోతుంది. కోపం కూడా అంతే. మనల్ని కోపం ఆవహించినప్పుడు మంచీచెడ్డా తెలియదు. అది ఎదుటివారిని బాధపెట్టడమే కాకుండా మనం కూడా ఆ కోపానికి బలైపోతాం. అందుకే 'తన కోపమే తన శత్రువు, తన శాంతమే తన రక్ష' అని పెద్దలు చెబుతారు అని వివరించాడు. ప్రేమకు, కోపానికి వ్యత్యాసాన్ని తెలుసుకున్న కొడుకు తోటలోని ఓ వేరుశనగ మొక్కను పెరికి ఒక్కో గింజను కొరికి తింటూ తండ్రిని అనుసరించాడు.

# MOVIE TIME

## 'అలా జరగడానికి 9నెలలు పడుతుంది'.. ఫ్యాన్స్‌కు అప్డేట్ ఇచ్చిన రష్మిక మందన్న




టాకీస్: ఓవైపు వరుస సినిమాలు, మరోవైపు ప్రమోషన్స్‌తో ఫుల్ బిజీగా గడుపుతున్నారు అందాల తార రష్మిక మందన్న. ఈ క్రమంలోనే ఆమె కొన్ని రోజులుగా ఇన్‌స్టాగ్రామ్‌కు దూరంగా ఉంటున్నారు. ఇదే విషయాన్ని తెలియజేస్తూ అభిమానులతో ముచ్చటించింది రష్మిక. వారు అడిగిన ప్రశ్నలకు సరదాగా సమాధానాలు చెప్పింది. తన ఇష్టాయిష్టాలను షేర్ చేసుకుంది. దాంతోపాటు ఇటీవల తన కాలుకు గాయం కావడం పైనా రష్మిక మాట్లాడింది. తాను ఇప్పుడిప్పుడే ఆ గాయం నుంచి కోలుకుంటున్నానని ఫ్యాన్స్‌తో చెప్పారు. "కాలు ఇప్పుడిప్పుడే నయం అవుతోంది. కానీ పూర్తిగా సెట్ అవ్వడానికి ఇంకా 9నెలల సమయం పడుతుంది. కాకపోతే ఇప్పుడు పరిస్థితి మెరుగుపడింది. వర్క్ లైఫ్‌లో ఫుల్ బిజీ అయిపోయా" అని ఓ అభిమానికి బదులిచ్చింది రష్మిక.

ఈ ఏడాది జనవరిలో రష్మిక గాయపడింది. జిమ్‌లో వర్కౌట్లు చేస్తుండగా తనకు గాయమైందని తెలిపుతూ ఆమె ఇన్‌స్టాలో పోస్ట్ పెట్టింది. ఆ తర్వాత కొన్నిరోజల పాటు షూటింగ్‌లకు దూరంగా ఉంది. సినిమా ప్రమోషన్స్‌కు వీల్ చైర్‌లో హాజరయ్యారు. ఇటీవల రష్మిక నటించిన 'ఛావా' ఘన విజయాన్ని అందుకుంది. సల్మాన్ ఖాన్‌తో ఆమె యాక్ట్ చేసిన 'సికందర్' రిలీజ్‌కు సిద్ధంగా ఉంది. 'కుబేర', 'ది గర్ల్‌ఫ్రెండ్', 'రెయిన్ బో' చిత్రాలు చిత్రీకరణ దశలో ఉన్నాయి.

కుబేర సినిమా గురించి ఏదైనా అప్‌డేట్ ఇవ్వగలరు..

రష్మిక : సినిమా గురించి నాకు తెలిసిన ఒకేఒక్క అప్‌డేట్ రిలీడ్ డేట్. అది జూన్ 20న విడుదల కానుంది. చాలా డిఫరెంట్ సినిమా. మీలాగే నాక్కూడా సినిమా చూడాలని చాలా ఆశగా ఉంది.


కొరియన్ డ్రామాలు చూడాలనుకుంటున్నా. మీకు నచ్చినవి ఏమైనా ఉంటే చెప్పగలరు..

రష్మిక: ఇప్పుడే నేను 'లవ్ స్కాట్' అనే డ్రామా పూర్తి చేశాను. 'ఫస్ట్ ఫ్రాస్ట్' అనే చైనీస్ డ్రామా కూడా బాగుంటుంది. ప్రస్తుతం 'అండర్ కవర్ హైస్కూల్' చూస్తున్నా. ఇప్పటివరకూ ఎన్నో కొరియన్ డ్రామాలు చూశాను. అన్నీ నాకెంతో నచ్చాయి. ప్రత్యేకంగా ఒక దాని గురించి చెప్పాల్సివస్తే అది తప్పకుండా- 'ఓకే నాట్ టు బీ ఓకే'.

మీకు ఏమంటే భయం..

రష్మిక: ఎత్తు, నీటి లోతు ఎక్కువగా ఉండే ప్రదేశాలంటే నాకు చాలా భయం.

## రామ్ చరణ్ బర్త్‌డే గిఫ్ట్ 'పెద్ది' మూవీ ఫస్ట్ లుక్




టాకీస్: మెగా అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న రోజు వచ్చేసింది. గ్లోబల్ స్టార్ రాంచరణ్ అభిమానులకు శుభవార్త వచ్చేసింది. ఆర్సీ 16 పేరుతో సెట్స్ పై ఉన్న సినిమాకు 'పెద్ది' అనే టైటిల్ ఖరారు చేసింది మూవీ యూనిట్. బుచ్చిబాబు దర్శకత్వంలో రాంచరణ్ తేజ్, జాన్వీకపూర్ జంటగా ఈ సినిమాలో నటిస్తున్న విషయం తెలిసిందే. గురువారం రాంచరణ్ బర్త్ డే సందర్భంగా మూవీ ఫస్ట్ లుక్ రిలీజ్ చేశారు. నిజానికి గురువారం టీజర్ ప్లాన్ చేశారు. కానీ ఫైనల్ మిక్సింగ్, రీ రికార్డింగ్ లో జరిగిన ఆలస్యం వల్ల ఉగాది రోజు దాన్ని విడుదల చేసే అవకాశముంది. ప్రస్తుతం ఏఆర్ రెహమాన్ బ్యాక్ గ్రౌండ్ స్కోర్ ఫైనల్ చేసే పనిలో ఉన్నారు. కానీ ఫ్యాన్స్ కి టైటిల్ రివీల్ పోస్టర్ రూపంలో మంచి కానుక అందించింది టీం. ముందు నుంచి ప్రచారం జరిగినట్టే పెద్ది టైటిల్ అధికారికంగా లాకైపోయింది. నిఖార్సైన మాస్ లుక్ తో చేతిలో చుట్ట కాలుస్తూ రౌద్రం నిండిన కళ్ళతో రామ్ చరణ్ గెటప్ చూస్తుంటే రంగస్థలం సినిమాను మించి ఉంది. రెండో స్టిల్ లో జీన్స్ ప్యాంటు లో రఫ్ లుక్ లో క్రికెట్ బ్యాట్ పట్టుకోవడం నెక్స్ట్ లెవెల్. ఈ సినిమా విడుదల తేదీని ప్రస్తుతానికి రివీల్ చేయలేదు. టీజర్ లో ఉంటుందని సమాచారం. 2026 మార్చి 26 ఖరారయ్యిందనే లీక్ వచ్చింది. దానిపై చిత్ర బృందం క్లారిటీ ఇవ్వాల్సి ఉంది. శివకుమార్, జగపతి బాబు లాంటి ఆర్టిస్టులు ఈ సినిమాలో నటిస్తున్నారు.

## యాక్షన్ థ్రిల్లర్‌గా మమ్ముట్టి 'బజూక' ట్రైలర్



టాకీస్: మలయాళ మెగాస్టార్ మమ్ముట్టి చాలా రోజుల తర్వాత మళ్లీ కొత్త సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. ఆయన ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం 'బజూక'. ఈ సినిమాకు దీనో డెన్నిస్ దర్శకత్వం వహిస్తుండగా.. థియేటర్ ఆఫ్ డ్రీమ్స్, వై నాట్ స్టూడియోస్ బ్యానర్‌లపై డేవిన్ కురియకోస్, జిను వి అబ్రహం, విక్రమ్ మెహ్రా, సిద్ధార్థ్ ఆనంద్ కుమార్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. గౌతమ్ వాసుదేవ్ మీనన్ ఇందులో కీలక పాత్రల్లో నటిస్తున్నాడు.

యాక్షన్ థ్రిల్లర్‌గా రాబోతున్న ఈ చిత్రం ఏప్రిల్ 10న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా మూవీ నుంచి ట్రైలర్‌ను విడుదల చేశారు మేకర్స్. ట్రైలర్‌ను చూస్తే ఇది సీరియల్ కిల్లర్‌ను ఛేధించే కథాంశంతో రాబోతున్నట్లు తెలుస్తుంది. ట్రైలర్‌లో మమ్ముట్టి స్టైలిష్ లుక్‌లో, తీవ్రమైన యాక్షన్ సన్నివేశాలతో కనిపించారు.

## గ్లామర్ డోస్ పెంచేసిన ముద్దుగుమ్మ.. ధన్య బాలకృష్ణ అదరగొట్టిందిగా..




టాకీస్: ధన్య బాలకృష్ణ.. తెలుగు ప్రేక్షకులకు సుపరిచితమే.. టాలీవుడ్, కోలీవుడ్ ఇండస్ట్రీల్లో ఎన్నో చిత్రాల్లో సహాయ నటిగా కనిపించింది. చాలా కాలంగా తెలుగులో కనిపించలేదు. ఇప్పుడు మరోసారి తెలుగులో సినిమా చేసి మెప్పించనుంది. ధన్య బాలకృష్ణ నటించిన బాపు సినిమా ఇటీవలే ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ధన్య బాలకృష్ణ ఎక్కువగా సైడ్ రోల్స్ చేసింది. ధన్య బాలకృష్ణ.. తెలుగు ప్రేక్షకులకు సుపరిచితమే.. టాలీవుడ్, కోలీవుడ్ ఇండస్ట్రీల్లో ఎన్నో చిత్రాల్లో సహాయ నటిగా కనిపించింది. చాలా కాలంగా తెలుగులో కనిపించలేదు. ఇప్పుడు మరోసారి తెలుగులో సినిమా చేసి మెప్పించనుంది. ధన్య బాలకృష్ణ నటించిన బాపు సినిమా ఇటీవలే ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ధన్య బాలకృష్ణ ఎక్కువగా సైడ్ రోల్స్ చేసింది. పేరుకు సైడ్ క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా నటించినా తనకంటూ ఓ ప్రత్యేక గుర్తింపును సంపాదించుకుంది నటి ధన్య బాలకృష్ణ. సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు, సాఫ్ట్‌వేర్ సుధీర్ వంటి చిత్రాలతో తెలుగు ప్రేక్షకులను ఆకట్టుకుందీ ముందుగుమ్మ. నటన, అందంతో ఆకట్టుకుంటూ మంచి గుర్తింపు సంపాదించుకుంటుంది. వరుస అవకాశాలను సొంతం చేసుకుంటూ దూసుకెళుతోంది. తెలుగులో సాఫ్ట్ వేరు సుధీర్, నేను శైలజ, రాజు గారి గది, కార్బన్ వంటి చిత్రాల్లో నటించి గుర్తింపు తెచ్చుకుంది. అటు వెండితెరపైనే కాకుండా డిజిటల్ ప్లాట్ ఫాంలోనూ పలు వెబ్ సిరీస్ చేస్తూ రాణిస్తోంది. అలాగే సోషల్ మీడియాలోనూ యాక్టివ్ గా ఉంటుంది ఈ చిన్నది. తాజాగా దాన్యబాలకృష్ణ ఫోటోలు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి. ధన్య బాలకృష్ణ ఫోటోల పై నెటిజన్స్ రకరకాల కామెంట్స్ చేస్తున్నారు. హీరోయిన్స్ ను మించిన అందం మీది అంటూ కుర్రాళ్ళు కామెంట్స్ చేస్తున్నారు.

## మదిని దోచేస్తున్న 'రుహానీ శర్మ'




టాకీస్: చి.ల.సౌ సినిమాతో టాలీవుడ్ ఎంట్రీ ఇచ్చింది రుహానీ శర్మ. తోలి చిత్రంతోనే ఆడియెన్స్ తో మంచి మార్కులు వేయించుకుంది రుహానీ శర్మ. అందం, అభినయం, చక్కటి నవ్వు, సొగసైన హొయలు రుహనీ శర్మ సొంతం. ఇక తర్వాత తెలుగులో 2020లో వచ్చిన 'హిట్' సినిమాతో భారీ పాపులారిటీ అందుకున్న ఈమె.. ఆ తర్వాత అదే ఏడాది 'డర్టీ హరి' సినిమాలో కూడా నటించింది. అంతేకాదు నూటొక్క జిల్లాల అందగాడు, హర్, సైంధవ్, ఆపరేషన్ వాలెంటైన్ వంటి చిత్రాలలో నటించి మెప్పించింది. ఇక చివరిగా శ్రీరంగనీతులు సినిమాలో నటించి అబ్బురపరిచిన ఈమె.. ఇప్పుడు సోషల్ మీడియాలో నిత్యం ఆక్టివ్ గా ఉంటూ గ్లామర్ తో యువతను చంపేస్తోంది. తాజాగా పింక్ కలర్ ఫ్రాక్ ధరించిన ఈమె.. టాప్ అందాలతో భూమ్ అనిపించింది. మొత్తానికి అయితే రుహాని శర్మ షేర్ చేసిన ఈ ఫోటోలు సోషల్ మీడియాలో చాలా వైరల్ గా మారుతున్నాయి.

## ఉస్తాద్ భగత్ సింగ్ స్క్రిప్ట్ మొత్తం మార్చేశారా..

### ప్రొడ్యూసర్ ఇచ్చిన లీక్‌తో ఫ్యాన్స్ ఖుష్




టాకీస్: రాజకీయాలతో బిజీగా ఉన్న పవన్ కళ్యాణ్ ఇప్పుడు సినిమాలు చేసే పరిస్థితి లేదు. ప్రస్తుతం ఎలాంటి సినిమాలకి సైన్ చేయకపోయిన ఇంతకముందు కమిటైన సినిమాలు పూర్తి చేసే పనిలో ఉన్నాడు. అయితే పవన్ కళ్యాణ్, హరీష్ శంకర్ కాంబోలో వచ్చిన గబ్బర్ సింగ్ చిత్రం పెద్ద హిట్ కావడంతో ఇప్పుడు వీరిద్దరి కాంబినేషన్‌లో రాబోతున్న 'ఉస్తాద్ భగత్ సింగ్ మూవీపై అంచనాలు భారీగానే ఉన్నాయి.. పవన్ కళ్యాణ్‌తో ఈ సినిమాను సెట్స్‌పైకి తీసుకెళ్లడానికి డైరెక్టర్ హరీష్ శంకర్ ఎప్పటి నుంచో ప్రయత్నిస్తున్నా కూడా పరిస్థితులు అనుకూలించడం లేదు.

అయితే ఈ సినిమా ఆగిపోయిందనే ప్రచారం కూడా ఇటీవల సాగింది. ఈ క్రమంలో మైత్రి మూవీ మేకర్స్ నిర్మాత రవిశంకర్ 'రాబిన్ హుడ్' మూవీ ప్రమోషన్లలో మాట్లాడుతూ.. పవన్ కళ్యాణ్ అభిమానులకు కిక్కిచ్చే అప్డేట్ ఇచ్చారు. నెక్స్ట్ ఇయర్ మా ఆరవ సినిమాగా పవన్ కళ్యాణ్ సినిమా రిలీజ్ కాబోతోంది. పవన్ సినిమా అంటే ఏ పాన్ ఇండియా బజ్ కూడా సరిపోదు అని అన్నారు. హరిష్ శంకర్ ఇప్పటికే స్క్రిప్ట్ లాక్ చేసి పెట్టగా, కథ ఓ రేంజ్‌లో ఉంది. ఇక పవన్ కళ్యాణ్ ఎప్పుడు డేట్స్ ఇస్తారా అని మేము ఎదురు చూస్తున్నాము.

ఏది ఏమైన కూడా ఆ మూవీ షూటింగ్ ఈ ఏడాది పూర్తి చేసి వచ్చే ఏడాది రిలీజ్ చేస్తాము .2025 మైత్రికి ఓ ప్రెస్టీజియస్ ఇయర్ కాబోతోంది. ఈ మూవీతో మేము నెక్స్ట్ లెవెల్లో ఒక కొత్త అచీవ్మెంట్ అందుకోబోతున్నాం అంటూ మెగా ఫ్యాన్స్‌కి కిక్కిచ్చే న్యూస్ చెప్పారు నిర్మాత రవిశంకర్. అయితే నిర్మాత చెప్పిన ప్రకారం చూస్తే స్క్రిప్ట్ మాత్రం చాలా వరకు మార్చి కొత్తగా రూపొందించారని అనిపిస్తుంది. గతంలో ఉస్తాద్ భగత్ సింగ్ విజయ్ తేరి సినిమా రీమేక్ అని, ఎన్నికల ముందు పవన్ కి ఉపయోగపడేలా డైలాగ్స్ రాసుకున్నట్టు ప్రచారం జరిగింది. అయితే తేరి బాలీవుడ్ రీమేక్ ఫ్లాప్ అవ్వడంతో హరీష్ శంకర్ ఉస్తాద్ భగత్ సింగ్ స్క్రిప్ట్ మార్చి కొత్త స్క్రిప్ట్ రెడీ చేశాడనే ప్రచారం నడుస్తుంది.

Printed, Published by Mohammed Murthuza. Printed at Vivek Art Printers APHP SHOP NO.12, OSMANIA UNVERSITY ROAD,HYDERABAD. PUBLISHED ROOM NO.10, Ground Flour, Budha Bhavan, M.G.Road, Secunderabad -03. Ali Publication, Hyderabad. www.samayam.net Mobile No. 98660 19778, 89789 60131.